AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 157 | మంగళవారం 30, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలి

- వైద్య కళాశాలలు ఉన్నచోట పారా మెడికల్ కోర్సులు
- బీబీనగర్ ఎయిమ్స్‌పై నివేదిక సిద్ధం చేయండి
- కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు పరిశీలన
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

తెలంగాణలో వైద్య కళాశాల ఉన్న ప్రతీచోట నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు ఉండాలని.. ఇందు కోసం కామన్ పాలసీని తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సోమవారం ఆయన సమీక్షించారు.

2లో





# అభివృద్ధి కోసం పదేళ్లపాటు కష్టపడ్డాం

- మహాలక్ష్మితో ఆటోడ్రైవర్లకు గోస
- ఎక్కడా 24 గంటల కరెంట్ రావడం లేదు
- చేవెళ్ల అసెంబ్లీ సమీక్షలో కెటిఆర్ విమర్శలు

వార్త 2లో



# ఒత్తిడితో కూడిన చదువు మంచిది కాదు

- ఇతరులతో పోల్చి విద్యార్థుల్లో న్యూనత పెంచవద్దు
- పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ప్రధాని మోడీ సూచన

వివరాలు 2లో..

విద్యార్థులపై ఒత్తిడి పెంచడం..ఇతరులతో పోల్చడం వంటి చర్యలు సరికాదని తల్లిదండ్రులకు ప్రధాని మోడీ సూచించారు. పాజిటివ్ దృక్పథంతో వారిని ముందుకు సాగేలా చూడాలన్నారు.



## సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

బెయిల్ రద్దు పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

వార్త 2లో

వివరాలు 2లో..



## అభివృద్ధికి నిధుల కోసమే కలిశా: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



# ఇండియా కూటమిలో అప్పుడే బీటలు

బిజెపి శక్తివందన్ వర్క్‌షాపులో కిషన్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

విపక్షాలు పెట్టుకున్న ఇండియా కూటమి అప్పుడే విచ్ఛిన్నం అవుతోందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నాడు శక్తి వందన్ వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహిళా రుణాలు, ముద్రా యోజన లోన్లపై అవగాహన కల్పించారు. ఒక్కో జిల్లా నుంచి 15 మంది ప్రతినిధులను బీజేపీ నాయకత్వం నియమించింది. ఈ కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో అనేక కుంభకోణాలు జరిగాయని.. ఆ కుంభకోణాల వల్లే అధికారానికి దూరం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై విసిగి పోయిన ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని తెలిపారు. సమర్థవంతంగా కరోనాను మోదీ ఆధ్వర్యంలో ఎదుర్కొన్నామని చెప్పారు. స్వయంగా ప్రధాని వచ్చి వ్యాక్సిన్ తయారు చేసే కంపెనీలను సందర్శించి వారికి ధైర్యం ఇచ్చారన్నారు.



## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- తెలుగు రాష్ట్రాల్లో ఆరు స్థానాలకు ఎంపిక
- ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్
- ఫిబ్రవరి 27న పోలింగ్ ..అదే రోజున ఓట్ల లెక్కింపు

వార్త 2లో

## ఘోర రోడ్డు ప్రమాదం.... ఆరుగురు మృతి

వార్త 8లో

- సిఎం రేవంత్‌పై వ్యాఖ్యలు దారుణం
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి, మల్లు రవి
- అహంకారానికి పరాకాష్ట అన్న సిపిఐ నారాయణ







# కేటీఆర్‌వి అహంకార పూరిత వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సీఎంరేవంత్ రెడ్డి.. కేసీఆర్ కాలు గోటికి కూడా సరిపోడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు పెరిగాయి. కెటిఆర్ అహంకారానికి పరాకాష్టగా పలువురు నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, సిపిఐ నేత నారాయణ కూడా మండిపడ్డారు. ఇంకా అధికార అహంకారం వీడలేదని విమర్శలు చేశారు. కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కెటిఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదన్నారు. ప్రజలు గుణపాఠం చెప్పినా పద్దతి మారలేదన్నారు. కాలి గోటికి సరిపోనివాడే మిమ్మల్ని ఫామ్ హౌస్ కు పంపించాడని ఘాటు విమర్శలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలంలోని మహాదేవపూర్‌లో వేణుగోపాలస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కోమటిరెడ్డి .. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మూడవరోజే మూసి ప్రక్షాళన గురించి మాట్లాడారని.. మీరెప్పుడైనా దాని గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. కేటీఆర్ బాషా మార్చుకోవాలని, ముఖ్యమంత్రిని గౌరవించడం నేర్చుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హితవు పలికారు.

# సాహిత్య తపస్వి ప్రముఖ కవి బుక్క సత్యనారాయణకు జాతీయస్థాయి పురస్కారము

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ తమ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఇటీవల జాతీయస్థాయిలో కథలు కవితల పోటీ నిర్వహించారు. రెండు రాష్ట్రాల నుండి కవితల పోటీలో జాతీయస్థాయిలో విజేతగా నిలిచిన ఖమ్మం నగరమునకు చెందిన ప్రముఖ కవి రచయిత బుక్కా సత్యనారాయణకు ఆదివారం ఖమ్మం రికార్డ్ బజార్ లోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు రాచమల్ల పురుషోత్తం రోజు శ్రీనివాస్ అక్షరాలతోవ 6 వ వార్షికోత్సవ సభలో పాల్గొన్న ఆత్మీయ అతిధులు మువ్వా శ్రీనివాసరావు యలమద్ది వెంకటేశ్వర్లు ఉరిమల్ల సునంద రౌతు లెనిన్ శ్రీనివాస్ ఇతర ప్రముఖుల చేతుల మీదుగా జాతీయస్థాయి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ



కవులు రచయితలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు బుక్క సత్యనారాయణకు జాతీయస్థాయి పురస్కారం అందుకున్నందుకు వారి అభిమన్యులు సాహితీ ప్రముఖులు అయిన సాధన వెంకటస్వామి నాయుడు శ్రీనివాస్ గాజుల భారతి కాంతతేశ్వరరావు ఎడవల్లి శైలజ కొంపెల్లి రామయ్య ఆంబోతు జయ వాసు రేలా శ్రీనివాస్ మోదుగు గోవిందు గాజుల భారతి గుమ్మడి పుల్లయ్య కృష్ణమూర్తి కృష్ణ తదితరులు సత్యనారాయణకు సత్యనారాయణ ను అభినందించారు.

# తెలంగాణ సామాజిక రచయితల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్‌గా తలారి గణేష్ నియామకం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ సామాజిక రచయితల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ గా యువ జర్నలిస్ట్, రచయిత తలారి గణేష్ ను నియామకం చేసినట్లు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడీ సతీష్ రెడ్డి తెలిపారు. పత్రికా రంగంలో రాణిస్తూ వివిధ పత్రికలకు సంచలనాలకు మారుపేరైన శీర్షికలు, వ్యాసాలు రాస్తూ ప్రజల ఆదరాభిమానాలు చురగొంటున్న రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన గణేష్ యొక్క ప్రతిభ, సామాజిక స్పృహను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లాకు కన్వీనర్ గా నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కామిడీ సతీష్ రెడ్డి వెల్లడించారు. సమాజానికి దిక్సూచి రచయితలేనని, సామాజిక అంశాలపై రచయితలు దృష్టి పెట్టి సంచలనాత్మక అంశాలను రాసి పాటకుల హృదయాలను దోచుకోవాలని పేర్కొన్నారు. తనను నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు సతీష్ రెడ్డికి గణేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా హజరత్ సయ్యద్ మాషుకు రబ్బానీ దర్గా



**వరంగల్ అక్షిత బ్యూరో :**

వరంగల్ ఉర్సు కరీమాబాద్ లోని హజరత్ సయ్యద్ మాషుకు రబ్బాని దర్గా 468వ ఉరుసును ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపిన దర్గా పీఠాధిపతి నవీద్ బాబా కార్యక్రమం లో ఇనాయత్ అక్తర్ పాష ,సయ్యద్ మగ్దుం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తాలీమ్ మస్తాన్ దర్గా ఉర్సు మహోత్సవం

## -వేలాది భక్తులతో కళకళలాడిన దర్గా ప్రాంగణం
## -ముతవల్లి షేక్ అక్బర్ అధ్వర్యంలో మహా అన్నదానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన తాలిమ్ మస్తాన్ దర్గా ఉర్సు మహోత్సవం శుక్రవారం రాత్రి ముతపల్లి షేక్ అక్బర్ అధ్వర్యంలో ఘన%శీ%గా జరిగింది.తొలుత తన స్వగృహం నుండి కందిల్ నగరంలోని హీరో హెూండా షోరూమ్ ఎదురుగా గల దర్గా ఉర్స్ ప్రాంగణంకు చేరుకుంది. ఉరుసుకు హాజరైన వేలాది మంది భక్తులు హాజరయ్యారు. రెండు రోజులపాటు ఖమ్మం నగర నడిబొడ్డున గల వైరారోడ్డులో ఉన్న అతి పురాతన తాలీము మస్తాన్ దర్గా ఉర్సు వేలాది భక్తుల హాజరుతో కళకళ లాడింది.ఉరుసు మహెూత్సవం విజయవంతంగా ప్రశాంతంగా ముగిసింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది హాజరై భోజనాలు ఏర్పాటు చేశారు.ఉర్సు మహెూత్సవం భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవోపేతంగా ఘన%శీ%గా జరిగింది.ఈ కార్యక్రమంలో ముతవల్లి కుటుంబ సభ్యులు చెత్తాభి యాకూబ్ వారి బంధుగణం షేక్ హుస్సేన్ పాషా యూసుఫ్ పాషా గౌస్య జరీనా బిబి గౌస్య షాహిన్ శాహెదా నసీమా మస్తాన్ నాగుల్ హాజీ ఉస్మాన్ రసూల్ నాగుల్ సన్మాన్ ఖిల పాషా శంశీర్ హకీమ్ నజీర మీరా యూసూబ్ సన్ని హుస్సైన శేరియల్ అన్వర్ ఉపేందర్ సికిందర్ వెంకటేశ్వర్లు పాండురంగాపురం మస్జిద్ కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ ముజాహిద్. కొండల్ పాషా గౌస్ యాకూబ్ తదితరులు మహెూత్సవంలో పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా మీడియా పనిచేయాలి-డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నిఖాసైన వార్తలు ప్రసారం చేసి ప్రజల మన్ననలు పొందాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మధిర నియోజకవర్గంలో రూలింగ్ 1టివి న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించి మాట్లాడారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులేనని ఫోర్త్ ఎస్టేట్గా పిలవబడుతున్న జర్నలిజం ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్ళి సమస్య పరిష్కారం దిశగా మీడియా ప్రముఖ పాత్ర పోషించాలని సూచించారు.ఈసందర్భంగా రూలింగ్ 1టివి న్యూస్ యాజమాన్యంను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగాఅభినందిం చారు.ఈ ఆవిష్కరణకార్యక్రమం లో రూలింగ్ 1 టివీ న్యూస్ ఛానల్ బ్యూరో ఇంఛార్జి టిజేఎప్ ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా ప్రముఖ సినీనటి కుమారి సుంకర షహరి (స్కంద ఫేమ్) టెంజు నగర అధ్యక్షులు యలమ ందల జగదీష్ మైనారిటీ నాయకులు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వివి ప్యాట్, వినియోగంపై ప్రచారం...! జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య....!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్టు కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని కలెక్టర్ శివలింగయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం మన హక్కు అని, ఈ వీఎం యంత్రాలు, వీవీ ప్యాట్‌ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు... కలెక్టరేట్ లో, ఆర్డీవో ఆఫీస్, స్టేషన్ ఘన్‌పూర్, తహసీల్దార్ ఆఫీస్ లో, పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం లో ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా ప్రజలు ఈవీఎం, వి. వి. ప్యాట్ ద్వారా ఓటు వేసే విధానం పైన పూర్తి అవగాహన కలెక్టర్ పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

# కొరిపల్లి పల్లి శ్రీనివాస్ కు న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ నుండి కీర్తి పురస్కార్ నేషనల్ అవార్డు ప్రధానం





## అవార్డును ప్రధానం చేసిన చైర్మన్ రెవరెండ్ డాక్టర్ జోసఫ్ పాలంగి కొరిపల్లి శ్రీనివాస్ కు పలువురు అభినందనలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు కొరిపల్లి శ్రీనివాస్ కు న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు కీర్తి పురస్కార్ నేషనల్ అవార్డు, మెడల్ ను సంస్థ చైర్మన్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ జోసఫ్ పాలంగి హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానం చేసినట్లు కొరిపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కొరిపల్లి శ్రీనివాస్ స్వస్థలం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం.మధ్యతరగతి కుటుంబం లో కొరిపల్లి వెంకయ్య వెంకటమ్మ దంపతులకు 13వ సంతానం. తన కూతురు వేద సన్నీ హిత ఇటీవలే స్వర్గస్తులై నారు. వీరి పేర్లతో గత పది సంవత్సరాల క్రిత%శీ% నుండి కెవివివి మెమోరియల్ ట్రస్టు ఏర్పాటుచేసి మా ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.విద్య వైద్య ఆరోగ్య విషయాలను గుర్తించి అనాధలు వృద్ధులు బీద కుటుంబాను గుర్తించి వారికి చేతనయినంతవరకు సహాయం అందిస్తూ మధ్య తరగతి కుటుంబంలో నివసిస్తున్న తల్లి తండ్రి లేని పిల్లలను గుర్తించి హాస్టల్లో చేర్పించి దుస్తులు పుస్తకాలు ఇప్పిస్తూ ప్రమాదానికి గురైన కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించి మెరుగైన వైద్యం అందించే విధంగా సేవలు అందించారు. వారు చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో అవార్డు ఇవ్వడం జరిగింది ఈ అవార్డు ద్వారా మరింత బాధ్యత పెరిగి నాకు చేతనైనంత వరకు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తానని నేను చేసిన సేవలను గుర్తించి కీర్తి పురస్కార్ అవార్డు తో పాటు మెడల్ ను తనకు బహూకరించిన యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ బిషప్ రెవ. డాక్టర్ బిషప్ పాలంగి లకు శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# బీజేపీ పార్టీలో చేరికలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో వివిధ పార్టీల నుండి బీజేపీ పార్టీలోకి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంత రావు మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ సమక్షంలో పలువురు చేరారు.కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో కీ చేరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నేలకొండపల్లి మండలం లో పెద్దఎత్తున బీజేపీ పార్టీలోకీ చేరికలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోగిటి నాగచారి కందరబోయిన వెంకటరమణ నాయకులు నాగేశ్వరావు ఉడుం కాశయ్య దేవల పాల్గొన్నారు.

# సిఐటియు బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఏనుమాముల మార్కెట్ ఆవరణలో సీఐటీయూ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాశిబుగ్గ ఏరియా సిఐటియు కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనవరి 31 న హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో సిఐటియు బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా సిఐటియు జాతీయ కార్యదర్శి కామ్రేడ్ తపన్ సెన్ హాజరవుతున్నారనీ సిఐటియు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మాజీ కార్యదర్శి బి వి రాఘవులు హాజరవుతున్నారు ఈ సభని జయప్రదం చేయడానికి వరంగల్ జిల్లా కార్మికులు ఎక్కువ మంది పాల్గొని విజయవంతము చేయగలరని యాదగిరి కోరారు. దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కనీస వేతనాలు ధరలు తగ్గించాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ ఏరియా సిఐటియు నాయకులు కంది రవి ఎస్కే పాషా జన్ను ప్రవీణ్ జన్ను చిట్టి. ఏనుగంటి రాజలింగం జన్ను అఖిల్ జనగాం నాగరాజు పోలె బోయిన శ్రీను అనిత మంజుల సమ్మక్క గౌస్ పాషా మనీలా శివాజీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజు వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



గ్రేటర్ వరంగల్ దేశాయిపేట12వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కనకం స్వామి కుమారుని కొడుకు పుట్టినరోజు సందర్భంగా సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్ను నూతన్ బాబు స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డా, పాలడుగుల సురేందర్ నిర్మల,గువ్వల మధు,మాధవి,జాన్సన్,వివిధ పార్టీల నాయకులు కార్యక్రమానికి హాజరై ఆశీస్సులు అందించారు.

# మౌలాలి దర్గా ఉత్సవాలు ప్రారంభం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలోని మౌలాలి దర్గా ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా మొదటగా ముజావర్ ఎండి జానీ ఇంటి నుండి దర్గా వరకు గ్రంధాన్ని మండల ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు ఏటెల్లి శ్రీనివాస్, జానీ,ఎజాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# పరిశుభ్రత

అందానికి రెండు కళ్ళు. దుమ్ము, ధూళి నిండిన ప్రపంచంలో పరిశుభ్రత ఒక తాజా పరిమళం. ఇది వ్యాధుల నుంచి దూరంగా వుంచుతుంది. జీవితాలను సంతోషమయం చేస్తుంది. శుభ్రత అంటే చేతులు కడుక్కోవడమో, స్నానం చేయడమొక్కటే కాదు%ా% మన పరిసరాలను కూడా శుభ్రంగా వుంచుకోవడం. ఇది ఆరోగ్యం నిండిన ప్రపంచానికి ఒక ఆనవాలు. 'శుభ్రత విలాసం కాదు%ా% అవసరం. ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితానికి పరిశుభ్రత తొలిమెట్టు' అంటాడో రచయిత. ఎంత మంచి ఆహారమైనా పరిశుభ్రంగా లేకపోతే%ా% అనారోగ్యానికి దారితీస్తుంది.



అతిసార, శ్వాసకోశ వంటి వ్యాధులతో ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా అనేకమంది పిల్లలు చనిపోతున్నారు. దీనికి కారణం పరిసరాలు శుభ్రంగా లేకపోవడమేనని ప్రపంచ ఆరోగ్యసంస్థ చెబుతోంది. ఒక్క చేతులు శుభ్రపరుచుకుంటేనే%ా% దాదాపు 50శాతం పైగా అతిసార సంబంధిత వ్యాధులు, 20 నుంచి 30 శాతం శ్వాస సంబంధిత వ్యాధులను నివారించవొచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. 'నీ శరీరం ఒక దేవాలయం. దానిని శుభ్రంగా వుంచుకో' అంటారు బికెఎస్ అయ్యంగార్. స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి ప్రచారాలు ఎన్ని వచ్చినాపల్లెల నుంచి మహానగరాల వరకూ అపరిమితమైన చెత్త, ధూళి పేరుకుపోతోంది.

ఇది పర్యావరణానికి హానికరంగా మారింది.నేడు మన దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో పేరుకుపోతున్న చెత్త, వ్యర్థ పదార్థాలను ప్రధానంగా చెప్పుకోవాలి. వీధులు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం ఉండడం సర్వసాధారణం. దీనివల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. వీధుల్లో చెత్త వేయడమే కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం, మల మూత్ర విసర్జన చేయడం వంటివి కూడా పరిసరాల అశుభ్రతకు కారణమౌతున్నాయి. పరిశుభ్రత కేవలం భౌతిక పరిసరాలకే పరిమితం కాదు. ఇందులో వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఉంటుంది. వ్యాధుల వ్యాప్తిని నిరోధించడానికి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి పరిశుభ్రతను పాటించడం అవసరం. 'పరిశుభ్రత అనేది పరిపూర్ణ ప్రమాణాల యొక్క ముఖ్య లక్షణం. అత్యుత్తమ నాణ్యతా ప్రమాణం' అంటారు గాంధీజీ. అయితే, కంటికి కనిపించని రెండో కోణం కూడా వుంది. అదే, పారిశుధ్య కార్మికుల నిరంతర శ్రమ. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా వీధులను, ఇళ్లను శుభ్రం చేసే పనిలో వారి జీవితాలను మైనంలా కరిగిస్తుంటారు. మాన్యువల్ స్కావెంజర్లది మరీ దయనీయమైన గాథ. గత ఐదేళ్ల కాలంలో సెప్టిక్ ట్యాంక్‌ల్లో పడి, మురుగు కాల్వల్లో పడి 399 మంది మాన్యువల్ స్కావెంజర్లు చనిపోయారని ప్రభుత్వ అధికారిక సమాచారం. ఊళ్లు, నగరాల పరిశుభ్రత కోసం వీళ్ల జీవితాలను ఫణంగా పెడుతున్నారు. అయినా లభించేది అరకొర వేతనాలే. ఇటీవల పారిశుధ్య కార్మికులు వేతనాలు పెంచాలని సమ్మె చేయాల్సి వచ్చింది. చివరకు రాష్ట్రప్రభుత్వం దిగొచ్చినాఏ మేరకు వారి అవసరాలు తీర్చుతారనేది చూడాల్సిందే.

పరిశుభ్రత ఆవశ్యకత, ప్రయోజనాల గురించి తెలిసినప్పటికీ, మన దేశం ఈ సమస్యతో పోరాడుతూనే ఉంది. 'స్వచ్ఛభారత్' పథకం ప్రకటనలకే పరిమితమైంది. వీధుల్లో చెత్తాచెదారం, పొంగిపొర్లుతున్న చెత్త కుండీలు, అపరిశుభ్రంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లు నిత్యం కనిపించే దృశ్యం. చిన్నపాటి వర్షం వచ్చినా%ా%రోడ్లన్నీ అశుద్ధంతో నిండుకుంటాయి. ఈ నేపథ్యంలోనే ప్రతి యేటా జనవరి 30న 'జాతీయ పరిశుభ్రత దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యంగా వుంచుకోవడం ప్రాథమిక కర్తవ్యంగా గుర్తు చేసేందుకు ఈ వేడుకను నిర్వహిస్తారు. ఇంటి నుంచి పని ప్రదేశం వరకు పరిసరాలను శుభ్రంగా వుంచడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తారు. 'ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముంగిలి శుభ్రంగా వుంచుకుంటే%ా% దేశమంతా శుభ్రంగా వుంటుంది' అంటారు మదర్ థెరిస్సా. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయాల్సిన సమయం ఇది. అందరం చేయి చేయి కలుపుదాం%ా%మన పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చుకోడానికి కృషి చేద్దాం.

## దీర్ఘకాలిక సేవింగ్స్‌కు ఇల్లే కొనాలా!

అతని పేరు ఆశిష్. ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగి. ఇంకా పెండ్లి కాలేదు. హైదరాబాద్‌లో తన తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్నాడు. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) వంటి ఉద్యోగులకుండే తప్పనిసరి వార్షిక పొదుపులు మినహా పెద్దగా ఎటువంటి ఆర్థిక ప్రణాళికలూ లేని వ్యక్తి. ఖర్చులు విపరీతం. ముఖ్యంగా క్రెడిట్ కార్డులపై బోలెడు బకాయిలున్నాయి. ఇదంతా చూసిన ఆశిష్ తల్లిదండ్రులది.. ఓ ఇల్లు కొనుక్కున్నా అనవసరపు ఖర్చులు తగ్గి కొడుకు దారిలో పడుతాడన్న ఆలోచన. ఆశిష్ సైతం ఇదే యోచనలో ఉన్నాడు. ఇంటి కొనుగోలు వంటి దీర్ఘకాలిక పెట్టుబడికి ఇదే సరైన సమయం అన్నది అతని అభిప్రాయం. ఆశిష్, తన తల్లిదండ్రుల తరహాలోనే ఇప్పుడు చాలామందిది ఇదే ఆలోచన. అయితే దీర్ఘకాలిక సేవింగ్స్ కోసం ఇల్లే కొనాలా? అన్నది ఇక్కడి ప్రశ్న. దీనిపై నిపుణుల మాటకొస్తే..

### అవసరమైతేనే..

అవసరమైతే తప్ప ఇలాంటి భారీ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్‌కు వెళ్లవద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఇల్లు కొనుగోలు అనేది పెట్టుబడి వైపు నుంచి చూడకూడదని సలహా ఇస్తున్నారు. ఆదాయం సరిపడాలేని ఇటువంటి సమయంలో తొందరపాటు నిర్ణయాలు మరిన్ని ఇబ్బందులకు దారితీస్తాయని అంటున్నారు. కాబట్టి ఎవరైనాసరే తమ అవసరాలను ముందుగా తెలుసుకుని ఓ నిర్ణయానికి వస్తే బాగుంటుందని చెప్తున్నారు. పొదుపుపై ఆలోచనలు లేకుండా, ఖర్చులపై నియంత్రణ



లేనివారికి భారీ లక్ష్యాన్ని అప్పజెప్పడం ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని కూడా వారు హెచ్చరిస్తున్నారు. క్రెడిట్ స్కోర్ సరిగా లేకున్నా బలవంతంగా అధిక వడ్డీలపై రుణాలు తీసుకుని, ఇల్లు కొంటే తీవ్రమైన ఒత్తిళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని కూడా పేర్కొంటున్నారు. ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకుని, కొంత నగదును సమకూర్చుకుని ముందుకెళ్తే విజయం సొంతమవుతుందని హితవు పలుకుతున్నారు.

# కొత్త పన్నులో ఊరట

## బడ్జెట్ 2024-25

మధ్యంతర బడ్జెట్‌కు వేళైంది. పన్ను కోతలు, వడ్డనలపై సర్వత్రా చర్చలు జరుగుతున్నాయి.ఎప్పట్లాగే ఈ పద్దుపైనా సామాన్యులు.. ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు, అందులోనూ వేతన జీవులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.అయితే ఇది ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో ప్రభుత్వం ఏ మేరకు తమ అంచనాల్ని అందుకుంటుందన్న అనుమానాలూ ఉన్నాయి. అసలు బడ్జెట్‌పైనున్న ఎక్స్‌పెక్టేషన్స్ ఏమిటి?

లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1న ప్రకటించే ఈ బడ్జెట్.. మధ్యంతర బడ్జెట్. దీంతో సాధారణంగా ఎటువంటి పెద్ద పన్ను సవరణలు ఉండకపోవచ్చనే అంటున్నారంతా. అయినప్పటికీ కొన్ని పన్ను మినహాయింపులను వ్యక్తిగత ట్యాక్స్‌పేయర్స్ ఆశిస్తున్నారు. ప్రభుత్వం సైతం ఆ దిశగా అడుగులు వేయవచ్చన్న అంచనాలున్నాయి. అవి..

### సవరణలకు అవకాశాలు

మరింత మంది ట్యాక్స్‌పేయర్లు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకొనేలా.. ఇందులో ప్రోత్సాహ కాల్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావచ్చున్న అంచనాలు గట్టిగా వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే పన్ను శ్లాబ్స్‌ను మార్చే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అలాగే పన్ను మినహాయింపునకున్న కనీస పరిమితిని ప్రస్తుతమున్న రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచితే మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు ఊరటేనని చెప్పుకోవచ్చు. అంతేగాక మొత్తం పన్ను మినహాయింపు పరిమితిని ఇప్పుడున్న రూ.7 లక్షల నుంచి 8 లక్షలకు పెంచవచ్చున్న అంచనాలూ నెలకొన్నాయి.ఇక పాత పన్ను విధానంలో వివిధ రకాల కోతలు/మినహాయింపులకు వీలున్నది. దీనివల్ల పొదుపు, ఇతరత్రా బీమా, పెన్షన్ పథకాలకు ప్రాధాన్యతనిచ్చేవారు. అయితే కొత్త పన్ను విధానంలో ఏ ట్యాక్స్ డిడక్షన్స్/ఎగ్జెంప్షన్స్ లేవు. దీంతో శ్లాబులు/రేట్లను హేతుబద్ధం చేయడంతోపాటు పొదుపు, ఆరోగ్య సంరక్షణ, రిటైర్మెంట్ వంటి వాటికి ప్రోత్సాహకాలను ట్యాక్స్ పేయర్స్ ఆశిస్తున్నారు. ఎన్నికల వేళ దీనిపైనా కేంద్రం దృష్టి పెట్టి ఉంటుందన్న ఊహాగానాలున్నాయి. ఇక ఉద్యోగుల కోసం స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని రూ.50,000 నుంచి లక్ష రూపాయలకు పెంచవచ్చున్న అంచనాలున్నాయి.

### టీడీఎస్ విధానంపై..


ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) కోతల కోసం ప్రస్తుతం ఆదాయ పన్ను (ఐటీ) చట్టం 1961లో 30కిపైగా సెక్షన్లున్నాయి. ఇవన్నీ కూడా 0.1 శాతం నుంచి 30 శాతం శ్రేణిలో రకరకాల శ్లాబులు, రేట్లతో ఉన్నాయి. ఇదంతా సంక్లిష్టంగా తయారైంది. పన్ను సంబంధిత వివాదాలకూ దారితీస్తున్నది. ఇటీవల ఆయా సెక్షన్ల వర్గీకరణ, వివరణలపై పరిశ్రమ వర్గాలు సైతం అనేక ఆందోళనల్ని వెలిబుచ్చాయి. దీంతో రాబోయే బడ్జెట్‌లో వీటన్నిటికీ స్పష్టత లభించేలా మార్పులు ఉండవచ్చున్న అంచనాలున్నాయి. ఇందుకోసం సవరణలుంటాయని అంటున్నారు.

### ఐటీఆర్ ఫైలింగ్స్‌పై..

ఆలస్యమైన, సవరించిన ట్యాక్స్ రిటర్నుల దాఖలు కోసం ఉన్న గడువులను ఆర్థిక చట్టం 2021తో సవరించారు. అయితే విదేశీ ఆదాయం సైతం భారత్‌లో పన్నులకు లోబడే ఉంటుంది కాబట్టి ఆ ఆదాయమున్న వ్యక్తిగత ట్యాక్స్‌పేయర్ల కోసం ట్యాక్స్ రిటర్నుల సవరణలు, వాటి దాఖలుకుండే గడువుల విషయంలో వస్తున్న ఇబ్బందుల్ని తొలగించాలన్న డిమాండ్లున్నాయి. వీటికి ఈ బడ్జెట్‌లో ఓ పరిష్కారం దొరకవచ్చున్న ఆశాభావం వ్యక్తమవుతున్నది.

### ఈవీ లోన్ల కోసం..

విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) కొనుగోళ్ల కోసం పెట్టుకున్న రుణాలు 2019 జనవరి 1 నుంచి 2023 మార్చి 31 మధ్య ఆమోదం పొందితే సదరు లోన్‌పై వాహనదారులు చెల్లించే వడ్డీలో షరతులకు లోబడి రూ.1,50,000 రాయితీ పొందవచ్చు. అయితే పర్యావరణ హితం కోసం ఈ అవకాశాన్ని వచ్చే బడ్జెట్‌లో పొడిగిస్తారన్న అంచనాలున్నాయి. అలాగే సెక్యూరిటీలు, ఇతరత్రా మూలధన ఆస్తుల అమ్మకంపై వర్తించే రకరకాల పన్ను రేట్లను సమన్వయం చేయడం ద్వారా క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం సరళతరం చేసే వీలుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## మార్కెట్ బౌన్స్‌కు చాన్స్




గత కాలమ్‌లో సూచించినట్టే జనవరి 25 తో ముగిసిన 3 రోజుల ట్రేడింగ్ వారంలో మార్కెట్ తీవ్ర ఒడిదొడుకులకు లోనైంది. తొలుత 21,716 పాయింట్ల గరిష్ఠస్థాయికి పెరిగిన ఎన్ఎస్ఈ నిఫ్టీ వెనువెంటనే 21,137 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. తిరిగి కొంతవరకూ కోలుకున్నప్పటికీ, వారం మొత్తంమీద 219 పాయింట్లు క్షీణించి 21,353 పాయింట్ల వద్ద క్లోజైంది. జనవరి 31న ఫెడ్ రిజర్వ్ పాలసీ, ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ అంశాలు ట్రెండ్‌ను ప్రభావితం చేస్తాయని విశ్లేషకులు తెలిపారు. ముఖ్యంగా ఫెడ్ చైర్మన్ సంకేతాలు కీలకమని చెప్పారు.సాంకేతికంగా చూస్తే క్రితం వారం పతన సమయంలో వరుసగా 2, 3 రోజులు 21,000 పాయింట్లకు కాస్త ఎగువన ఉన్న 50 డీఎంఏ రేఖ నిఫ్టీ క్షీణతను అడ్డుకోవడం, బ్యాంక్ నిఫ్టీ 200 డీఎంఏ ఎగువన ముగియడం సానుకూల అంశమైని, దీంతో ఈ వారం పూర్తిగా టర్న్ ఎరౌండ్ కాకపోయినా, కొంతమేర బౌన్స్ అవుతుందని మార్కెట్ విశ్లేషకుడు కునాల్ బోత్రా అంచనా వేశా రు. 50 డీఎంఏను నిఫ్టీ ని లుపుకున్నందున ఈ వారం కొద్దిపాటి రికవ రీ ఉంటుందని జియోజిత్ ఫై నాన్షియల్ సర్వీసెస్ చీఫ్ మార్కె ట్ స్ట్రాటజిస్ట్ ఆనంద్ జేమ్స్ విశ్లేషించారు.

### మద్దతు 21,000


ఈ వారం నిఫ్టీకి 21,000 పాయింట్ల వద్ద లభిస్తున్న మద్దతుస్థాయి కీలకమైనదని, ఈ స్థాయిని కోల్పోతే మరింత బలహీనపడుతుందని కునాల్ బోత్రా తెలిపారు. 21,500-21,560 స్థాయివరకూ నిఫ్టీ బౌన్స్ కావచ్చని, ట్రెండ్ పూర్తిగా బుల్లిష్‌గా మారాలంటే 21,800 పాయింట్ల స్థాయిని అధిగమించాల్సి ఉంటుందని ఆనంద్ జేమ్స్ వివరించారు. స్వల్పకాలిక పొజిషన్లకు 20,900 పాయింట్ల స్థాయిని స్టాప్‌లాస్‌గా నిర్దేశించుకోవచ్చని ఇన్వెస్టర్లకు సూచించారు.

## లేఆఫ్స్‌పై అమెజాన్ ఆడిబుల్ సీఈవో కీలక వ్యాఖ్యలు

టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బుక్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. కొలువుల కోత ఎప్పుడు తమకు ఎసరు పెడుతుందనే గుబులుతో టెకీలు బిక్కుబిక్కుమంటున్నారు.ఇక లేఆఫ్స్‌పై అమెజాన్ ఉన్నతాధికారి బాంబు పేల్చారు. లేఆఫ్స్ ఉండవని చెప్పేందుకు అమెజాన్ ఆడిబుల్ సీఈవో బాబ్ కరిగన్ నిరాకరించారు. లేఆఫ్స్ ఉండవని చెప్పకపోవడం ద్వారా అమెజాన్ యూనిట్‌లో మరిన్ని కొలువుల కోతలు ఉండవచ్చనే సంకేతాలు పంపారు. కంపెనీ ఇటీవల 5 శాతం ఉద్యోగులను తొలగించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం టెకీల్లో కలవరం కలిగిస్తోంది.ఇటీవల జరిగిన ఉద్యోగుల అంతర్గత సమావేశంలో ఈ ఏడాది మరోసారి లేఆఫ్స్ ఉంటాయా అని నేరుగా ఓ ఉద్యోగి కరిగన్‌ను ప్రశ్నించగా నేరుగా బదులివ్వకుండా తాను ఎలాంటి భరోసాలు ఇవ్వలేనని ఎప్పుడూ చెబుతుంటానని, కస్టమర్ల సేవలపై ఫోకస్ పెట్టాలని అన్నారు. లేఆఫ్స్ కలకలంతో టెకీల్లో అనిశ్చితి నెలకొన్న వేళ లేఆఫ్స్ ఉండవని కరిగన్ స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం ఉద్యోగుల్లో అభద్రతను పెంచుతోంది.

# అందరి జన్యువులు ఒక్కటే

భిన్న జాతులు, తెగలు, కులాలకు నిలయం మన దేశం. ఆనాటి హరప్పా వాసుల నుంచి మొదలుకొని ఆదివాసీల వరకు సువిశాల భారత్‌లో భాగమే. వీరంతా దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో నివసించారు.. నివసిస్తున్నారు. జాతులు, తెగలు, కులాలు వేరు కాబట్టి మన మూలాలు కూడా వేరు అనే భావన భారతీయులలోనూ మొదటి నుంచి నాటుకున్నది. కానీ, ఆర్యులుగా పేర్కొనే ఉత్తర భారతీయులు, ద్రావిడులుగా చెప్పుకొనే దక్షిణ భారతీయులు ఒకరేనని, జన్యుపరంగా వీరి మధ్య తేడాలు అంతగా లేవని పలు పరిశోధనల్లో స్పష్టమడం విశేషం. సంస్కృతులు, ప్రాంతాలు వేరైనా, అందరిలోనూ ఒకే రకమైన జన్యువులు ఉన్నందుకేనేమో మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నది.సింధూ నాగరికత తవ్వకాల్లో బయటపడిన



మానవ అవశేషాలపై జరిపిన ఆధునిక జన్యు పరిశోధనలను ప్రముఖ ఫ్రెంచ్ రచయిత, చరిత్రకారుడు ఫ్రాన్స్వా గోటే 2020లో ప్రచురించిన 'ఆన్ ఎంటైర్లీ న్యూ హిస్టరీ ఆఫ్ ఇండియా' గ్రంథంలో ఉదహరించారు. వీటితో పాటు మన దేశంలోని అనేక ఆదిమ తెగల, కులాల జన్యు వారసత్వం గురించి గోటే తన గ్రంథంలో పేర్కొన్నారు. ఈ జన్యు పరిశోధనల ఆధారంగా (ఆర్యులుగా గుర్తింపుపొందిన) ఉత్తర భారతీయులు, (ద్రావిడులుగా పేరొందిన) దక్షిణ భారతీయుల మధ్య ఎలాంటి జన్యుపరమైన తేడాలు లేవని నిర్ధారించారు. వీరంతా ఒకే కుదురువారని స్పష్టం చేశారు. జన్యు శాస్త్రవేత్త పార్థా మజుందార్ ఈ అంశంపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. మన దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజల మధ్య ప్రాంతీయ, భాషా, సాంస్కృతిక భేదాలు ఉన్నప్పటికీ, వారి మధ్య జన్యుపరమైన తేడాలు లేవని తేల్చారు. హరప్పావాసులు, ప్రస్తుత భారతీయుల 'వై' క్రోమోజోముల ఏకరూపత అత్యంత ప్రధానమైన అంశంగా పరిశోధనలో తేలిందని ఆయన చెప్పారు. మన దేశంలోని పది విభిన్న తెగలు, జాతుల జన్యు పరంపరలపై పరిశోధనలు చేసిన ప్రముఖ మానవ శాస్త్రవేత్త రాయ్ చౌదరి కూడా ఇదే విషయాన్ని తేల్చిచెప్పడం గమనార్హం.

దక్షిణ భారత్‌లోని ఆదివాసీ తెగల జన్యు పరంపరల గురించి పరిశోధనలు చేసిన కవిసిల్డ్.. మన దేశంలోని కులాలు, ఆదివాసీల మధ్య జన్యుపరంగా చెప్పుకోదగ్గ తేడాలు లేవని స్పష్టం చేశారు. వీటితో పాటు 2017లో భారతీయ ఆదివాసీ తెగలు, వివిధ కులాల జన్యు పరంపరలపై పరిశోధనలు చేసిన జన్యు శాస్త్రవేత్త ఎం.రెడ్డి పరిశోధనలను కూడా ఫ్రాన్స్వా గోటే ప్రస్తావించారు.సింధూ నాగరికతకు చెందిన అతి విశాలమైన రాఖీగఢ్ కట్టడాల్లో బయటపడిన మానవ అవశేషాలపై ప్రొఫెసర్ వసంత్ షిండేతో పాటు భారత్, అమెరికాకు చెందిన 28 మంది పురాతత్వవేత్తలు, జన్యుశాస్త్ర నిపుణుల బృందం విస్తృత పరిశోధనలు నిర్వహించింది. క్రీస్తు పూర్వం 2800 కాలం నాటి ఈ ప్రాంత మానవ అవశేషాల జన్యు పరిశోధనల ద్వారా అనటోలియా, ఇరాన్ నుంచి ఆర్యులు ఇక్కడకు వలస వచ్చినట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదని తేలింది. అప్పటి నుంచి ఇప్పటివరకు సింధూ నాగరికత విస్తరించిన ప్రాంతవాసుల డీఎన్ఏలలో ఏకరూపత ఉన్నదని 2019లో ప్రచురించిన వీరి పరిశోధనలో స్పష్టమైంది.ఆర్యజాతి ఔన్నత్యాన్ని చాటడానికి హిట్లర్, జర్మన్ నాజీలు జన్యుశాస్త్రాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించారు. మరోవైపు తమ గతితార్కిక భౌతికవాదానికి వ్యతిరేకంగా జన్యు శాస్త్ర పరిశోధన ఫలితాలు ఉన్నాయన్న నెపంతో సోవియట్ యూనియన్‌లో ఎందరో జన్యుశాస్త్రవేత్తలను మార్క్సిస్ట్ స్టాలిన్ మట్టుబెట్టారు. కారాగారాల్లో బంధించారు. రాజకీయ ప్రయోజనాల కోసం శాస్త్రీయ పరిశోధనలను దుర్వినియోగం చేస్తే దాని పర్యవసానంగా చరిత్ర వక్రీకరణకు గురై సమాజం తప్పుదోవపడుతుంది.అందువల్ల ముందుగానే ఒక రాజకీయ భావజాలం, సిద్ధాంతాలకు తమ బుర్రను తాకట్టు పెట్టిన వారితో కాకుండా, ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిశోధనల నేపథ్యంలో చరిత్రను వాస్తవ దృక్పథంతో చెప్పే నిజమైన శాస్త్రవేత్తల అవసరం ఉన్నది. భారత చరిత్ర సంఘం ఈ విషయంలో చొరవ తీసుకొని ఆయా రంగాల్లో నిపుణులైన జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తల పరిశోధనలను సమగ్రంగా ప్రచురించాలి. మన మూలాలను మనం సరిగ్గా అర్థం చేసుకోవడానికి దేశంలోని విభిన్న ప్రాంతాల్లో పురాతత్వ పరిశోధనల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. సరిపడా నిధులు కేటాయించాలి. ఎందుకంటే, ప్రపంచంలోనే వేల ఏండ్లుగా కొనసాగుతున్న ఏకైక సంస్కృతి మనదే. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద జరిపిన తవ్వకాల్లో క్రీస్తు పూర్వం 2200 నాటి ఇనుప సాధనాలు లభించాయని ఫ్రాన్స్వా గోటే పేర్కొన్నారు. ఘన చరిత్ర కలిగిన తెలంగాణ గురించి మన చరిత్ర పాఠ్యాంశాల్లో అసమగ్రంగా ఉన్నదని దీన్నిబట్టే స్పష్టమవుతున్నది. అందుకే, రాజకీయ ప్రయోజనాల కోసమో, సైద్ధాంతిక భావజాలాల వ్యాప్తి కోసమో కాకుండా ఆధునిక శాస్త్రసాంకేతిక పరిశోధనలు వెల్లడించే వాస్తవ చరిత్రను తెలుసుకుందాం.

# అయోధ్య కీర్తి వెనుక పీవీ స్ఫూర్తి

అయోధ్యలో ప్రవహిస్తున్న పవిత్రమైన సరయూ నది ఒడ్డున లక్షలాది మంది హిందువుల విశ్వాసం, ఐక్యత, పోరాటానికి చిహ్నంగా దివ్యమైన రామమందిరం వెలిసింది. ఈ రామమందిరం భారతీయుల అద్వితీయమైన స్ఫూర్తికి నిదర్శనం. రాజకీయాలకు అతీతమైన స్ఫూర్తిని రామమందిరం కైవసం చేసుకుంటున్నది. అయితే మందిరం నిర్మాణ ఘనతలో సింహభాగం బీజేపీకే దక్కుతుందన డంలో ఎటువంటి సందేహం లేదు. ప్రత్యేకమైన ఈ శుభ సందర్భాన్ని మనం సంబురంగా జరుపుకొంటున్న ఈ తరుణంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు రామమందిరం నిర్మాణంలో కీలకపాత్ర పోషించారనే విషయాన్ని మననం చేసుకోవాలి.1986లో అయోధ్య వివాదాస్పద స్థలం గేట్లు తెరిచిన నాటి నుంచి 1989లో రాజీవ్‌గాంధీ హయాంలో శిలాన్యాస్ చేయడం వల్ల రామజన్మభూమి అంశం తెరపైకి వచ్చింది. 1992లో అయోధ్య వివాదం పతాకస్థాయికి చేరుకున్నప్పుడు మరింత ముదరకుండా చూసుకున్నది పీవీనే. 'మనం బీజేపీతో యుద్ధం చేయగలం, రాముడితో కాదు' అని చెప్తూ సామరస్యపూర్వక పరిష్కారం కోసం పీవీ ఎనలేని కృషి చేశారు. 1991లో తన మొదటిస్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ అయోధ్య రామమందిరం గురించి ఆయన ప్రస్తావించారు.శాంతియుత చర్చల ద్వారా రాముడికి దివ్యమైన రామమందిరం, ముస్లింలకు అద్భుతమైన మసీదును కూడా నిర్మించాలని



ఆకాంక్షించారు. ఒకవేళ చర్చలు విఫలమైతే సుప్రీంకోర్టు నిర్ణయమే అందరికీ ఆమోదయోగ్యం కావాలని తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

1992లో కరసేవకులు చేసిన దాడిలో బాబ్రీ మసీదు నేలమట్టం అయింది. సెక్యులర్ పార్టీలని చెప్పుకొనే కొన్ని పార్టీల నుంచి ఆ సమయంలో పీవీ విమర్శలు ఎదుర్కొన్నారు. 'నోరు మెదపకుండా, ప్రేక్షకుడిగా చూస్తున్నందునే' ఈ ఘటన జరిగిందని పీవీపై ఆ పార్టీలు విరుచుకుపడ్డాయి. బాబ్రీ ఘటనలో పీవీ ప్రమేయం లేదని, స్వాతంత్ర్యంతర్వాత జరిగిన అత్యంత సిగ్గుచేటు ఘటన ఇదేనని సుప్రీంకోర్టు పేర్కొంది. అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కల్యాణ్‌సింగ్‌ను దోషిగా సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది. అయినప్పటికీ పీవీపై విమర్శల పరంపర ఆగలేదు. ఆయన ఏ తప్పూ చేయలేదని, రాజ్యాంగం ప్రకారమే నడుచుకున్నారని లిబర్హాన్ కమిషన్ స్పష్టం చేసి ఆయనకు క్లీన్‌చిట్ కూడా ఇచ్చింది.ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్యనే ఎంతో ముందుచూపుతో ఆర్డినెన్స్ ద్వారా అయోధ్యలో 67 ఎకరాల భూమిని పీవీ నరసింహారావు సత్వరమే స్వాధీనం చేసుకున్నారు. ఆర్డినెన్స్‌లో ఆ స్థలాన్ని సున్నితమైన ప్రాంతంగా పేర్కొనడం గమనార్హం. ఈ వ్యూహాత్మకమైన చర్య కారణంగానే అక్కడ మనం ఇప్పుడు చూస్తున్న భవ్యమైన రామమందిరం నిర్మించేందుకు వీలు కలిగింది.

ఏండ్లు గడచిన తర్వాత 2019లో సంబంధిత అన్ని పక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పును సుప్రీంకోర్టు వెలువరించింది. మసీదు విధ్వంసం అనేది ఆవేశపూరిత చర్య అని ప్రకటించింది. సీబీఐ కోర్టు అన్ని క్రిమినల్ చర్యలను నిలిపివేసింది. దీంతో వివాదం చల్లారింది. బృహత్తర రామాలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. పార్టీలు స్వప్రయోజనాల కోసం గుప్పించిన విమర్శలను పక్కనపెడితే, 67 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునేందుకు పీవీ చేసిన కృషిని తక్కువ చేసి చూడలేం. అలాగే, అన్ని వర్గాలను చర్చల్లో పాల్గొనేటట్టు చేయడంలో ఆయన పోషించిన క్రియాశీలక పాత్ర, వ్యవహార నైపుణ్యం కీలకమని చెప్పాలి.అయోధ్య వివాదం సంక్లిష్టతలను తొలగించి ఈ రోజు మనమంతా సంబురాలు జరుపుకొంటున్న భవ్య మందిరానికి పునాదులు వేసింది ఆయనే. వేలమంది సంతులు, సాధువులతో జరిపిన సమావేశాలు, ముస్లిం మతపెద్దలతో గంటలపాటు జరిపిన సమాలోచనలు ఆయన అంకితభావానికి అద్దం పడతాయి. రెండు నాల్కల రాజకీయ ధోరణుల నడుమ, నిజమైన రాజనీతిజ్ఞునిగా పీవీ నరసింహారావు నిష్కళంకంగా నిలుస్తారు. పీవీ లౌకిక విలువలు, రామమందిర నిర్మాణం పట్ల చెక్కుచెదరని అంకితభావం.. మతాన్ని, రాజకీయాలను వేరుచేసి చూసే సునిశిత దృక్పథం ఆయన నాయకత్వ ప్రతిభకు సాక్ష్యాలుగా నిలుస్తాయి. ఒక నూతన చరిత్ర ఆవిష్కృతమవుతున్న వేళ భవ్యమందిరం కోసం దార్శనిక నేతగా పీవీ చేసిన కృషిని మనం స్మరించుకుందాం. రాజకీయ నాటకాలకు అతీతమైన ఆలోచనాధోరణి గల ఆయనకు నివాళులర్పిద్దాం.

# పేదలకందని ఐఐటీ చదువులు




ప్రపంచస్థాయి సాంకేతిక విద్యకు చిరునామా మన ఐఐటీలు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ దిగ్గజాలను ఐఐటీలు తయారు చేస్తున్నాయి. మన ఐఐటీల్లో చదువుకున్నవారిలో ఎందరో అంతర్జాతీయ సంస్థలకు సీఈవోలుగా సేవలందిస్తున్నారు. దేశాన్ని ఏలే నేతలు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ తదితర బ్యూరోక్రాట్ల కాణాచి మన ఐఐటీలు. అయితే ఎంతో ఘన చరిత్ర కలిగిన విద్యాలయాలు పేదలు, బడుగు, బలహీనవర్గాలు, గ్రామీణ విద్యార్థులను అక్కున చేర్చుకోలేకపోతున్నాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మన ఐఐటీలు వారికి అందనంత దూరంలోనే నిలిచిపోతుండటం ఆందోళనకరం.సుందర్ పిచాయ్, ఎన్‌ఆర్ నారాయణమూర్తి, సచిన్ బన్సాల్, పరాగ్ అగర్వాల్, అరవింద్ కృష్ణ, రాజా సుబ్రహ్మణ్యం, మనోహర్ పారికర్, జైరాం రమేష్, అలోక్ అగర్వాల్, జయంత్ సిన్హా, అరవింద్ కేజ్రీవాల్ తదితర హేమాహేమీలు ఐఐటీల నుంచి వచ్చినవారే. అయితే ఎందరో ప్రముఖులను అందించిన ఐఐటీలను ఏర్పాటు చేయాలనే ఆలోచన స్వాతంత్ర్యానికి ముందే పురుడు పోసుకోవడం విశేషం. శాస్త్ర, సాంకేతిక రంగంలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యాలయాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో 1945లో నలిని రంజన్ సర్కార్ అధ్యక్షతన 22 మంది నిపుణులతో కమిటీ ఏర్పాటైంది. దేశవ్యాప్తంగా నాలుగు విద్యాసంస్థలను నెలకొల్పాలని ఈ కమిటీ సిఫారసు చేసింది. అందుకు అనుగుణంగా పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో మొట్టమొదటి ఐఐటీని 1951 ఆగస్టు 18న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రారంభించారు.

ప్రస్తుతం మన దేశంలో 23 ఐఐటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సాంకేతిక విద్యా శాఖ పరిధిలోని ఐఐటీ కౌన్సిల్ సారథ్యంలో ఇవి పని చేస్తాయి. గత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో వీటి నిర్వహణ కోసం రూ.9,661.50 కోట్లను కేటాయించారు. అత్యంత ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో 17,385 మంది విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసించే అవకాశం ఉన్నది. ఎంతో కఠినంగా ఉండే జేఈఈ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించినవారికే వీటిలో అడ్మిషన్ లభిస్తుంది. గతేడాది ఐఐటీల్లో సీటు సాధించేందుకు 11,13,325 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. ఐఐటీలో సీటు కోసం పోటీ ఏ స్థాయిలో ఉంటుందో దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు. మన ఐఐటీల నాణ్యత దృష్ట్యా అంతర్జాతీయ సంస్థలు విద్యార్థులకు రూ.కోట్లలో ప్యాకేజీలు ఆఫర్ చేస్తుంటాయి. భారత్ వెలుపల కూడా మన ఐఐటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. ఐఐటీ మద్రాస్‌కు అనుబంధంగా క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు గతేడాది టాంజానియా ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది.మన దేశంలో నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందిస్తున్న విద్యా సంస్థల్లో ఐఐటీలు ముందు వరుసలో ఉంటాయి. 2023లో విడుదలైన ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకుల్లో మొదటి పది స్థానాల్లో 8 ఐఐటీలే దక్కించుకున్నాయి. సీట్లకున్న డిమాండ్‌కు అనుగుణంగా ఐఐటీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉన్నది. అయితే ఏటా సీట్ల కోసం పోటీ పెరుగుతున్నదే తప్ప, ఐఐటీల సంఖ్య మాత్రం పెరగడం లేదు. గత దశాబ్ద కాలంలో 7 ఐఐటీలనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం శోచనీయం.జేఈఈ పరీక్ష కఠినంగా ఉండటం వల్ల ప్రత్యేకంగా కోచింగ్ తీసుకుంటున్న వారికే అడ్మిషన్లు వస్తున్నాయి. లక్షలు వెచ్చించినవారే ఐఐటీల్లో అడుగు పెడుతున్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా పేదలు, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య అందని ద్రాక్షగా మారింది. ఉన్నత వర్గాల పిల్లలకు మాత్రమే ఐఐటీలు నెలవుగా మారాయనే విమర్శ కూడా ఉన్నది. ఐఐటీ చదువులు పేద విద్యార్థులకు కూడా అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. అందుకు అవసరమైతే ప్రతిభ కలిగినవారికి ప్రత్యేకంగా కోచింగ్ ఇప్పించాలి. తద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మేలు జరుగుతుంది.మన దేశం నుంచి మేధో వలసలు పెరగడం ఆందోళన కలిగించే అంశం. దేశంలో ఉపాధి అవకాశాలు సరిగ్గా లేకపోవడమే దీనికి కారణం. నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ రిసెర్చ్ -2023 నివేదిక ప్రకారం.. మొదటి 100 మంది ర్యాంకర్లలో 62 శాతం, 1,000 లోపు ర్యాంకర్లలో 36 శాతం మంది విదేశాలకు వలసపోతున్నారు. భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్ అందిపుచ్చుకోవాలంటే ఈ మేధో వలసల్ని నివారించాలి.

# త్రినేత్ర గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలోని వరంగల్-ఉప్పల్ జాతీయ రహదారి ఆవరణలో ఏర్పాటు చేసిన త్రినేత్ర గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను సోమవారం ఉదయం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ కుటుంబ సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు జనగామ ప్రాంత వాసులు పాల్గొన్నారు.

# ఆరేళ్ల కల సాకారమైన వేళ...!

**మంత్రి పొంగులేటి చొరవతో అప్పలనర్సింహాపురానికి బస్సు సర్వీస్**

**హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం గ్రామస్తుల ఆరేళ్ల కల మంత్రి పొంగులేటి చొరవతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గ్రామానికి బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెబుతూ ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన అధికారులు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయాన్నే ఆ గ్రామానికి బస్సు రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎనికె జానకి రామయ్య మన్నే నగేష్ శీలం పెద్ద వెంకటేశ్వర్లు పుసులూరి విశ్వనాథం పెంటమాల అశోక్ వెంపటి స్వామి, అయినాల భాస్కరరావు తదితరులు ఉన్నారు. నేలకొండపల్లి మండలంలో గతంలో నడిచి రద్దైనా చెన్నారం మంగాపురం తండా రాజేశ్వరాపురం నుండి కూసుమంచి సర్వీస్ లు పునరుద్దరించాలని నేలకొండపల్లి మండల వాసులు కోరుతున్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఖలీల్ బేగం...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చినరామచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారము జిల్లా పరిషత్ అధ్యక్షులు గిరబోయిన భాగ్యలక్ష్మి బచ్చన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బి.నాగజ్యోతి, ఎంపీటీసీ గుర్రాల లలిత నర్సిరెడ్డి, సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న చెప్పుకోవడానికి ప్రతి నెల నెల గ్రామంలో నెలకొన్న సమస్యల విషయంలో గాని ఏర్పాటు చేసుకోవడానికి ఇంతకుముందు ఉన్న గ్రామపంచాయతీ భవనము చిన్నగా ఉన్నందున గ్రామానికి సరిపోకపోవడంతో ఇప్పుడు నిర్మించుకున్న భవనము ఎంతో విశాలంగా ఉన్నదని ప్రశాంతంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు మూడు నెలలకు ఒకసారి జరిగే గ్రామ సమస్యల విషయంలో గ్రామసభలు జరుపుకునేందుకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ గ్రామ పంచాయతీ స్థల దాతలను అనంతరం శాలువా కప్పి గ్రామ సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి పలు గ్రామాల సర్పంచులు గ్రామ పెద్దలు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది ు పాల్గొన్నారు.

# మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జక్కుల

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా 17 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి జక్కుల అనితని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సునీతరావు ఉత్తర్వులు జారీచేశారు... ఇట్టి నియామక పత్రాన్ని జిల్లా మహిళకాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జక్కుల అనితకి అందజేసారు...ఈ సందర్భంగా అనిత మాట్లాడుతు పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నాపై నమ్మకంతో నియమించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి ,మహిళ రాష్ట్ర , జిల్లా ఆధ్యక్షులు , సునితరావు , బడికే ఇందిరా గార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు...ఇందుకు సహకరించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు , మాజి మున్సిపల్ , మార్కెట్ చైర్మన్లకు , జిల్లా నాయకులకు ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు...పట్టణంలో మహిళ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయుటకు జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి సహాయ సహకారాలు తీసుకుని ముందుకు పోతామని పట్టణంలో ప్రభుత్వానికి పార్టీకి మధ్య వారదిలాగా ఉంటు.. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు...



# మూసీ నది ప్రక్షాళన చేస్తా...కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మూసీ నది ప్రక్షాళన చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు.సోమవారం నాడు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో ముందుగా శ్రీ వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ బస్టాండ్ ప్రారంభోత్సవం చేసిన అనంతరం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. తదుపరి కొండమడుగు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి, పశు వైద్య ఉప కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాలలో మంత్రి మాట్లాడుతూ..... ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని, మంత్రులు ప్రజల మధ్యనే తిరుగుతున్నారని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. మహదేవపూర్ గ్రామంలోని ప్రాచీన వేణుగోపాలస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, దేవాలయం ముందున్న రోడ్డును శివరాత్రి లోగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీకృత భవనానికి రావి నారాయణరెడ్డి పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూసి ప్రక్షాళన చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన అని తెలిపారు. పోచంపల్లి, రుద్రవెల్లి బ్రిడ్జి పనులకు సంబంధించి 20 రోజులలో టెండర్లు పిలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు పథకాలు అమలు పరిచడం జరిగిందని, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం కింద ఐదు లక్షల రూపాయలను 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు. ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, అలాగే ప్రతి గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. భువనగిరి ఆలేరు నియోజకవర్గాలకు అభివృద్ధి కార్యక్రమాల కింద 120 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోనే బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి బెస్ట్ ఆస్పత్రిగా నిలిచిపోతుందని, అందుకోసం ఎయిమ్స్ లో 1124 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. భువనగిరిలో 200 కోట్ల రూపాయలతో 10 ఎకరాల స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడం జరుగుతున్నట్లు తెలిపార. 100 కోట్ల రూపాయలతో భువనగిరి ఖిల్లా రోప్ వే పనుల కోసం డి.పి.ఆర్. సిద్ధమైందని, టెండర్లను పిలవడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొండమడుగు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి దాత చక్రధరరావు 60 లక్షలు ఇవ్వడం పట్ల మంత్రి వారిని అభినందించారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మహాదేవవ్ పూర్ వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధిపరిచి పునర్ వైభవం కల్పిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యాలరీలు అమలుచేయడం జరిగిందని, మిగతా వాటిని వంద రోజుల లోపల ప్రారంభిస్తామని తెలిపారు. జూలూరు, పోచంపల్లి, బొల్లెపల్లి, సంగెం, అనాజిపురం బ్రిడ్జిలు, బీబీనగర్ మక్తఅనంతరం, పోచంపల్లి, గోకారం రోడ్ల పనులు చేపడతామని తెలిపారు. కొండమడుగులో చండీశ్వర్ నగర్ దేవాదాయ శాఖ స్థలంలో రిజిస్ట్రేషన్లకు అనుమతించే విషయాన్ని, ఇండస్ట్రియల్ జోన్ ను రెసిడెన్షియల్ జోనుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని, బీబీనగర్లో పరిశ్రమల పొల్యూషన్ నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కస్తూరిబా స్కూళ్లు, పాఠశాలల్లో వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమాలలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, జడ్పిటిసి ప్రణీత పింగళి రెడ్డి, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పలకుప్ప చేసిన బిఆర్‌ఎస్

**అభివృద్ధి పేరుతో అప్పుల ఊబిలోకి నెట్టారు**

**ముషీరాబాద్ బూత్ సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. కానీ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. సోమవారం నాడు బాగ్ లింగం పల్లిలోని వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వాజీ హుస్సేన్, కల్పన యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... విద్య, వైద్యాన్ని కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని తెలిపారు.కాంగ్రెస్ ఆస్తులు, సంపద సృష్టిస్తే బీఆర్ఎస్ విధ్వంసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ కోసం ప్రతి కార్యకర్త కష్ట పడతారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం చరిత్రాత్మక నియోజకవర్గమని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం గర్వకారణమని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చెసింది ఆనాటి కాంగ్రెస్ నాయకులేనని అన్నారు. కృష్ణ , గోదావరి నుంచి కాంగ్రెస్ నీళ్లు తెచ్చిందని తెలిపారు.బీఆర్ఎస్ హైదరాబాద్‌కి చుక్క నీళ్లు తెలేదని విమర్శించారు. చదువుకోవడానికి కళాశాలలు పెట్టి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు.హైటెక్ సిటీ కంప్యూటర్ రంగాన్ని మొదట కాంగ్రెస్ తెచ్చిందని గుర్తుచేశారు. ఇక్కడ పరిశ్రమలు రావడానికి కారణం ఆనాటి కాంగ్రెస్ నాయకులేనని భట్టి విక్రమార్క తెలిపారు.

# మాయమాటలతో వృద్ధుడికి టోకరా

**బంగారు గొలుసుతో ఉడియించిన లేడీలు**

**రంగంలోకి దిగి పట్టుకున్న పోలీసులు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ఇద్దరు మహిళలు బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తూ..ఓ వృద్ధుడిని మోసగించి అడ్డంగా దొరికిపోయారు. ఇద్దరూ ఓ పార్లర్‌లో బ్యూటీషియన్లుగా పని చేస్తున్నారు. చివరకు వారిద్దరూ జైల్లో ఊచలు లెక్కించాల్సి వచ్చింది. హైదరాబాద్‌లోని నాగోల్‌లో వృద్ధుడిపై వలపు వల విసిరి.. బంగారు గొలుసు కొట్టేసిన ఇద్దరు కిలాడీ లేడీలను అరెస్ట్ చేశారు పోలీసులు. వృద్ధుడి ఇంటికొచ్చి.. అతన్ని మాటల్లో పెట్టి బంగారు చైన్‌ను దొంగిలించారు . వృద్ధుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. మాయలేడీలను మాటు వేసి పట్టుకున్నారు. మేడ్చల్‌కు చెందిన పసుపులేటి శిరీష(36), ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఉన్నీసా బేగం అలియాస్ సమీనా(40). ఇదదరూ బ్యూటీషియన్లుగా పని చేస్తూనే.. ఘరానా మోసాలకు పాల్పడుతున్నారు. చేసే పనితో వస్తున్న డబ్బులు చాలక.. సులువుగా సంపాదించేందుక మాస్టార్ ప్లాన్స్ వేస్తుండేవారు. ఈ క్రమంలోనే.. వీరిద్దరికీ నాగోలు మత్తుగూడ సమీపంలోని ఓ హోటల్‌లో ఇటీవల ఓ వృద్ధుడితో పరిచయం ఏర్పడింది. ఫోన్ ద్వారా వీరిద్దరూ ఆ వృద్ధుడితో రొమాంటిక్‌గా మాట్లాడుతూ వలపు వల విసిరారు. ఈ క్రమంలోనే హోటల్‌కు రమ్మని అతన్ని పిలిచారు. అయితే, ఇంట్లో ఎవరూ లేరని, మీరే రావాలంటూ ఇద్దరు మహిళలకు వృద్ధుడు చెప్పాడు. దాంతో ఇద్దరు మహిళలు.. అతని ఇంటికి వెళ్లారు. అతన్ని మాటల్లో పెట్టి మెడలోంచి 2 తులాల బంగారం చైన్ లాక్కొని పరారయ్యారు. దీంతో ఖంగుతిన్న వృద్ధుడు.. పోలీసులను ఆశ్రయించాడు. జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. వృద్ధుడి వద్ద నుంచి దోచుకున్న బంగారు గొలుసు స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళలను రిమాండ్‌కు తరలించారు.

# డ్రగ్స్ దందాలో ఇద్దరి అరెస్ట్

**సినీ రంగంతో సంబంధం ఉన్న మహిళగా గుర్తింపు**

**హైదరాబాద్,**

'డ్రగ్స్ దందా' ను తెలంగాణ నుంచే పూర్తిగా నిర్మూలించాలని అధికారులు సాయశక్తులా ప్రయత్నిస్తున్నా.. చాపకింద నీరులా ఈ డ్రగ్స్ దందా కొనసాగుతూనే ఉంది. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల్లో కొందరు ఈ దందాని అత్యంత రహస్యంగా నడుపుతున్నారని ఇదివరకే కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. అందుకే.. అధికారులు ఇండస్ట్రీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే.. నార్సింగిలో ఇద్దరు నిందితులను తాజాగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిలో ఒకరు మహిళ కాగా, మరొకరు పురుషుడు. ట్విస్ట్ ఏమిటంటే.. ఆ మహిళ ఒక హీరో ప్రియురాలిగా తేలింది. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. నార్సింగిలో లావణ్య, ఉనీత్ రెడ్డిలను అరెస్ట్ చేశారు. ఈ ఇద్దరి నుంచి 4 గ్రాముల ఓఆఓం డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. లావణ్య హ్యాండ్ బ్యాగ్‌లో ఈ డ్రగ్స్ లభ్యమైంది. ఒక హీరో ప్రియురాలైన లావణ్య.. సంగీతం టీచర్‌గా పని చేస్తోంది. పోలీసుల విచారణలో.. ఉనీత్ రెడ్డి తనకు డ్రగ్స్ ప్యాకెట్లు ఇచ్చినట్లు లావణ్య తెలిపింది. అయితే.. ఆ డ్రగ్స్‌ని కొన్ని రోజుల క్రితమే ఉనీత్ నుంచి ఆమె కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. ఆ సమాచారంతోనే లావణ్యని ఘాక్షి పోలీసులు తనిఖీ చేయగా.. హ్యాండ్‌బ్యాగ్‌లో ప్యాకెట్లు దొరికాయి. ఈ ఇద్దరిపై ఔఆఖా 22బీ, రెడ్ విత్ 8సీ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను రిమాండ్‌కి తరలించారు.

# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని సరిగా తిప్పికొట్టలేదు

**వర్ధన్నపేట సమీక్షలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**

**వరంగల్, అక్షిత ప్రతినిధి:**

ఇటీవల జరిగిన తెలంగాణఅసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి గల కారణాలపై ఆ పార్టీ నేతలు విశ్లేషణలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో వరుస సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ ఓటమిపై కీలక కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ నాయకులు కసితో పని చేయడం వల్లే ఆ పార్టీ విజయం సాధించిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యూహం పని చేసిందన్నారు. సోమవారం నాడు వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందన్నారు. కాంగ్రెస్ చేసే విష ప్రచారాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు సరిగ్గా తిప్పికొట్టలేకపోయారని అభిప్రాయం వ్యక్తం చేశారు నిరంజన్ రెడ్డి. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. గత ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్ పార్టీని ఓడగొట్టాయని, ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు నిరంజన్ రెడ్డి. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ సీట్లను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు నిరంజన్ రెడ్డి. బీఆర్ఎస్ గొప్ప గొప్ప పనులు చేసినా.. ప్రజలు సంతృప్తి చెందలేదన్నారు. ఉద్యోగాల విషయంలోనూ బీఆర్ఎస్‌ను బద్నాం చేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రేమను బీఆర్ఎస్ పొందలేదన్నారు. అలాగే.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందన్నారు నిరంజన్ రెడ్డి.

# నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా అశోక్ గౌడ్ ఎన్నిక

**మెదక్,**

మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఒకటో వార్డ్ కౌన్సిలర్ అశోక్ గౌడ్ ఎన్నికయ్యారు. ఇదివరకటి మున్సిపల్ చైర్మెన్ మురళీ యాదవ్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కొత్త చైర్మెన్ ను ఎన్నుకునేందుకు మున్సిపల్ ఆఫీసులో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు. మీటింగ్ కు బీజేపీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు గైర్హాజర్ అయ్యారు. బీఆర్ఎస్ కు మెజారిటీగా 9 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మొత్తం మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీలు వెంకట్రాంరెడ్డి, యాదవరెడ్డి మద్దతు కూడా ఉంది. ఈ మేరకు ఒకటో వార్డు కౌన్సిలర్ అశోక్ గౌడ్ ఒక్కరే నామినేషన్ వేయడంతో చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com






# హనుమంతుడిగా సన్నీ డియోల్

బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న రామాయణం చిత్రంలోని ముఖ్యమైన పాత్రల్లో హనుమంతుడి క్యారెక్టర్ ఒకటి. ఈ పాత్రను సన్నీ డియోల్ పోషించనున్నట్లు సమాచారం. కొంత కాలంగా ప్రచారంలో ఉన్న ఈ ప్రాజెక్టు గురించి తాజా అప్‌డేట్ సినీ ప్రియుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. భారతీయ ఇతిహాస గాథ రామాయణం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీరాముడి పాత్రను రణబీర్ కపూర్ పోషిస్తుండగా, సాయిపల్లవి సీతగా కనిపించనున్నారు. రావణుడిగా యష్, కైకేయిగా లారాదత్తా నటించనున్నారు. రావణుడి సోదరుడు విభీషణుడి పాత్ర కోసం తమిళ నటుడు విజయ్ సేతుపతితో మేకర్స్ చర్చలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తున్నది. మిగతా పాత్రలు సైతం త్వరలో ఖరారు కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ ఇతిహాసానికి జీవం పోసే ప్రయాణం వచ్చే మార్చిలోనే ప్రారంభించనున్నట్లు తెలుస్తున్నది. రామాయణం చిత్రీకరణ మొదటి భాగం మే నుంచి జూలై వరకు ఉంటుందని వినికిడి. ఈ తొలి విడత షూటింగ్‌కు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ ప్రక్రియకు ఏడాదిన్నర సమయం పట్టే అవకాశం ఉంది.



# దేవర వచ్చేది అప్పుడేనా?

ఎన్టీఆర్ 'దేవర' రిలీజ్ డేట్ విషయం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. కొరటాల శివ దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో భారీ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. విజువల్స్ అత్యున్నత ప్రమాణాలతో కనిపించాయి. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారం తొలి భాగం ఏప్రిల్ 5న విడుదల కావాల్సి ఉంది. అయితే ప్రతినాయకుడిగా నటిస్తున్న సైఫ్‌అలీఖాన్ ఇటీవల ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స చేయించుకోవడం, గ్రాఫిక్స్ కోసం మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో ఈ సినిమా విడుదల వాయిదా పడనుందనే వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'దేవర' విడుదల ఎప్పుడనే విషయం అభిమానుల్లో ఉత్సుకతను పెంచుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా దసరా బరిలో విడుదల కాబోతున్నదని తెలిసింది. అయితే రిలీజ్ డేట్ విషయంలో ఇప్పుడొస్తున్న వార్తలన్నీ కేవలం ఊహాగానాలేనని, చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటనతోనే స్పష్టత వస్తుందంటున్నారు.

# సీరియల్ హీరోయిన్‌ను పెండ్లి చేసుకున్న టాలీవుడ్ విలన్

అల.. వైకుంఠపురంలో సినిమాలో విలన్‌గా చేసిన గోవింద్ పద్మసూర్య గుర్తున్నాడా? అదేనండీ.. సముద్రఖని కొడుకు పైడితల్లిగా నటించిన నటుడు! తొలి సినిమాతోనే తెలుగువారికి చేరువయ్యాడు ఈ మలయాళీ నటుడు. అల.. వైకుంఠపురంలో సినిమా తర్వాత బంగార్రాజు, లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్ సినిమాలతోనూ మెప్పించాడు. ఈయన ఇప్పుడు ఒక ఇంటివాడయ్యాడు. మలయాళీ సీరియల్ నటి గోపికా అనిల్‌ను గోవింద్ వివాహం చేసుకున్నాడు. కేరళలోని ప్రముఖ వడక్కునాథ్ ఆలయంలో వీరి పెండ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలతో పాటు కొద్దిమంది సన్నిహితుల మధ్య వీరి వివాహం జరిగింది. ఈ వేడుకకు సంబందించిన ఫొటోలను గోవింద్ తాజాగా అభిమానులతో పంచుకున్నాడు. ఇవి చూసిన పలువురు సినీ ప్రముఖులు, నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. పద్మసూర్య విషయానికొస్తే టాలీవుడ్‌లో విలన్‌గానే కాకుండా మలయాళంలో టీవీ షోలకు హోస్ట్‌గా చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక గోపిక విషయానికొస్తే.. మలయాళంలో పలు సూపర్‌హిట్ సీరియల్స్‌లో ప్రధాన పాత్రలో నటించింది. గత ఏడాది అక్టోబర్‌లో గోవింద్, గోపికల నిశ్చితార్థం జరిగింది. అయితే ఇద్దరూ సినీ ఇండస్ట్రీకి చెందినవారు కావడంతో వీరిది లవ్ మ్యారేజ్ అని చాలామంది అనుకున్నారు. కానీ తమది లవ్ మ్యారేజ్ కాదని.. పెద్దలు కుదిర్చిన పెండ్లే అని ఇటీవల పద్మసూర్య ఓ ఇంటర్వ్యూలోనూ క్లారిటీ ఇచ్చాడు.

# విజయాన్ని ఊహించాను!

'యానిమల్' చిత్రంలో జోయాగా నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు కథానాయిక త్రిప్తి డిమ్రీ. ఈ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయిపోయిందీ అమ్మడు. 'యానిమల్' తర్వాత ఈ ఢిల్లీ భామకు ఇన్‌స్టాలో ఫాలోవర్స్ సంఖ్య అమాంతం పెరిగిపోయింది. రణబీర్ కపూర్, సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రంలో రష్మిక కథానాయిక కాగా, త్రిప్తి డిమ్రీ జోయా పాత్రలో అలరించింది. తాజాగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న త్రిప్తి 'యానిమల్' విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ తన కెరీర్ గురించి చెప్పుకొచ్చింది. 'సినీ పరిశ్రమలో ప్రయాణం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఎత్తుపల్లాలు సహజం. ప్రతి దాని నుంచీ పాఠాలు నేర్చుకోవాలి. నా కెరీర్ విషయంలో ఎప్పుడూ బాధపడలేదు. 'యానిమల్'తో నాకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ సినిమా సూపర్ హిట్ అని ముందే ఊహించా. కాకపోతే నా పాత్రకు ఇంతటి పాపులారిటీ వస్తుందని అస్సలు అనుకోలేదు.





# ఎంపీ బరిలో యువ నాయకుడు

**వైద్య వృత్తిలో కొనసాగుతూ రాజకీయాల్లోకి....**

**ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తిగా మరింత గుర్తింపు**

**ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా దాదాపు ఖరారైనట్లు సమాచారం**

**వైద్య వృత్తిలో వెలకట్టలేని సేవలు అందించిన ఆడే రాహుల్**

**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అందరి చూపు పార్లమెంట్ ఎన్నికల పై పడింది.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆశావహులు గా మిగిలిపోయిన ప్రధాన పార్టీలోని నేతలంతా పార్లమెంట్ టికెట్ పై పడింది. ఈ తరుణంలో గత 15 యేండ్ల నుండి ప్రజల్లో ఉంటూ వైద్య వృత్తిలో కొనసాగుతూ అన్ని రకాలుగా ప్రజలకు సేవలందిస్తున్న బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలం బోందిడి గ్రామానికి చెందిన ఆడే రాహుల్ పేరు బీజేపీ పరిగణలోకి తీసుకుందని విశ్వసనీయ సమాచారం అందింది. బీజేపీ అధిష్టానం ఈ వ్యక్తిని పరిగణలోకి ఎందుకు తీసుకుందని చుసుకున్నట్లైతే గతంలో నెరడిగొండ జెడ్పీటీసీ గా డాక్టర్ రాహుల్ తల్లి ఆడే పంచపులా గతంలో పనిచేసిన రాజకీయ కుటుంబ ప్రస్తావన ఉంది. అదేవిధంగా కుటుంబంలో జిల్లా స్థాయిలో కీలకమైన ప్రభుత్వ ఉద్యోగాలలో కొనసాగుతూ సేవలందిస్తున్న ఘనత ఈ కుటుంబానికి ఉంది. ఎస్టి లంబాడ సామాజిక వర్గానికి చెందిన యువకుడిగా సమాజంలో ప్రజలకి అన్నిరకాలుగా గత కొన్ని యేండ్ల నుండి వైద్య వృత్తిలో కొనసాగుతూ, చిన్నప్పటి నుండి శిశు మందిర్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి 20 ఏళ్లుగా ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తిగా సమాజంలో ఆడే రాహుల్ అనే పేరు ప్రజల్లో పాతుకుపోయింది. ఈ తరుణంలో సమాజానికి మరింత సేవలు అందించాలనే ధృడ సంకల్పంతో రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన కలగడంతో అదిలాబాద్ జిల్లా ఎంపీ బరిలో నిలబడి ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నాడు. ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తి కావడంతో బిజెపి అధిష్టానం ఎంపీ బరిలో ఆడే రాహుల్ పేరు ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో దాదాపు 7 ఏండ్లు బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి ఇంఛార్జి గా విధులు నిర్వహించి కోవిడ్ కష్టకాలంలో జూడ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత ఉంది. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర,జిల్లా కీలకమైన నేతల వద్ద ఎంపీ అభ్యర్థిగా ఆడే రాహుల్ పేరు దాదాపు ఖరారు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆర్ఎస్ఎస్ కీలకమైన వ్యక్తి బి ఎల్ సంతోష్ వద్ద ఎంపీ అభ్యర్థి గా డాక్టర్ రాహుల్ పేరు పరిశీలనలో ఉందని చెప్పుకోవచ్చు. యువకుడు రాబోయే తరాలకు మరిన్ని సేవలు అందించాలని ధృడ సంకల్పంతో ఎంపీ బరిలో నిలిచి ఆదిలాబాద్ జిల్లా రుపు రేఖలు మార్చి మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తాడని ఆదిలాబాద్ జిల్లా వాసులు అభిప్రాయపడుతున్నారు..

# గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని నిదాన్ పల్లి గ్రామంలో 15.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు, 10.00 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం అదనపు గదులను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని శాలులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, సర్పంచ్ నారపాక లక్ష్మణ్ ,జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య,ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజు రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జేల్లా వెంకటేశం, జినుకుల ప్రభాకర్ , కొండ బుచ్చిబాబు గౌడ్ ,రాయిని రమేష్, మందడి ఉదయ్ రెడ్డి, కొండ శేఖర్, చల్ల బుక్షం యాదవ్, కొండ భీమయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలి

## సామాజిక తనిఖీలో ఎడిఆర్డీఓ నవీన్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు సక్రమంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా సహాయ గ్రామీణాభివృద్ధి అధికారి నవీన్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని 46గ్రామపంచాయతిలలో 2022-23 లో చేపట్టినపదమూడో విడత ఉపాధి పనుల సామాజిక తనిఖీ నివేదికను మండల స్థాయిలో ఎంపిపి నూకల సరళ హనుమంతరెడ్డి అధ్యక్షతన ప్రజా వేదికలో చదివి వినిపించారు. వేదికను ఏడిఆర్డిఓ నిర్వహించి అవకతవకలు లేకుండా సామాజిక తనిఖీ నిర్వహించ్చారా అని అడిగారు. వేదికలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, డివిఓ వేణుగోపాల్ రావు, అంబుడ్స్మెన్ ఘోరి, ఎవిడి గౌతమ్ లు పాల్గొన్నారు.




# బైరాములగూడ చెరువు సందర్శించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**





సోమవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలువురు కాలనీ వాసులు మరియు అధికారులచే కలిసి బైరామల్ గూడ చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూబైరామల్ గూడ చెరువు వద్ద చెరువులోకి యూ.జీ.డి.నీరు రావొద్దు అని ఒక ప్రత్యేకమైన లైన్ గత మూడు సంవత్సరాల క్రితం కృష్ణ నగర్ కాలనీ నుంచి బైరామల్ గూడ గ్రామం గుండా శుభం ప్యాలస్ మీదుగా సరూర్ నగర్ చెరువు వరకు నాలుగు ఫీట్ల యూ.జీ.డి .లైన్ వేయించడం జరిగింది అని తెలిపారు. బైరామల్ గూడ చెరువు వద్ద చిన్న జంక్షన్ కట్టించడం జరిగింది అని తెలిపారు. అయితే జంక్షన్ను ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం వల్ల చెత్త, చెదారం పేరుకొనిపోయి లైన్స్ ఫ్లో సరిగ్గా వెళ్ళాక డ్రైన్ నీరు చెరువులోకి రావడం జరుగుతుంది అని తెలిపారు. దాంతో చెరువులో దుర్గంధపురిత వాతావరణం ఏర్పడింది అని తెలిపారు. ఎన్నికల సమయంలో వీటిమీద సరిఅయిన దృష్టి పెట్టకపోవడం జరిగింది అని తెలిపారు. సాయి నగర్ కాలనీ మరియు కాకతీయ కాలనీ ప్రజలు కొన్ని రోజుల క్రితం రావడం వల్ల సోమవారం ఇట్టి చెరువును సందర్శించడం జరిగింది అని తెలిపారు .అధికారులకు పలు సూచనలు సుధీర్ రెడ్డి ఇవ్వడం జరిగింది. దానిలో బాగంగా బైరామల్ గూడ చెరువు వద్ద ఉన్న జంక్షన్ వద్ద ప్రతి రోజు చెత్తను తీయడానికి ఒక మనిషిని విధిగా ఏర్పాటు చేయాలని తెలిపారు.తద్వారా చెరువులోకి సేవరేజ్ నీరు రాకుండా చర్యలు తీసుకోవచ్చు అని తెలిపారు. పక్కన నిర్మించిన యూ.జీ.డి.లైన్ నుంచి సేవరేజ్ నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఇరిగేషన్ అధికారులచే వ్మాట్లాడుతూ చెరువు వద్ద ఉన్న గేట్ ను ఒకసారి మొత్తం మీదకు లేపి మళ్ళీ ఒకసారి క్రిందకు దింపడం వల్ల ఏమి అయిన అడ్డంకులు ఉంటే తెలుస్తోంది అని తెలిపారు. ఈ రెండు విషయాల మీద బాగా శ్రద్ధ పెట్టడం వల్ల మురికినీరు బైరామల్ గూడ చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవచ్చు అని తెలిపారు. త్వరలోనే చెరువు యొక్క వాతావరణన్నీ మెరుగుపరచడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే చెరువు ప్రధాన ద్వారం వద్ద చెత్త చెదారంతో నిండిపోవడం జరిగింది. జెసిబి సాయంతో క్లీన్ చేయించాలి అని తెలిపారు.దీని వల్ల చేరువులోని మురికినీరు బయటకు పోతుంది అని తెలిపారు .దీని వల్ల చెరువు యొక్క వాతావరణం మెరుగుపడుతుంది అని తెలిపారు. మళ్ళీ రెండు, మూడు రోజుల్లో ఇట్టి ప్రాంతంలో పరిశీలించడానికి మరోసారి వస్తానని అధికారులకు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి ,ఇరిగేషన్ డి.ఈ.పవన్, ఎల్.బి.నగర్ సర్కిల్ కమిషనర్ దశరథ, ఈ.ఈ.కోటేశ్వరరావు,వాటర్ వర్క్స్ అధికారులు మరియు నాయకులు సుంకోజు కృష్ణమాచారి, రాజిరెడ్డి,బొంబాయి,మల్లేష్ గౌడ్ ,ఉమ మహేశ్వర్,వెంకట్ రెడ్డి మరియు చుట్టుపక్కల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.... ఆరుగురు మృతి

## మిర్యాలగూడలో విషాదం




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణ మానస కాలనీ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఓ మహిళతో పాటు ఇరువురు వ్యక్తులు









ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామానికి చెందిన మృతులు చెరుకుపల్లి మహేష్ (35), బొమ్మ మచ్చేందర్ (38),చెరుకుపల్లి జ్యోతి (30),చెరుకుపల్లి ఇషికా (8),చెరుకుపల్లి లియాన్స్ (2)లు జనవరి 26 న కారులో ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ సమీపంలోని మోపిదేవిలో దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ సుబ్రహ్మణ్య నందిపాడుకు కూత వేటు దూరంలో మిర్యాలగూడలోని అద్దంకి-నార్కట్ పల్లి రహదారిపై కృష్ణ మానస కాలనీ సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని రోడ్డుకు మరోవైపు ఫల్టీ కొట్టి పడిపోగా, అదే సమయంలో గుర్తు తెలియని మరో వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో మహిళ ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్త ఇద్దరు చిన్నారులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాలను ఏరియా ఆసుపత్రి కి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ఆరుకు చేరిన మృతులు

మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్ పల్లి- అద్దంకి బై పాస్ రహదారిపై కృష్ణ మానస కాలనీ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రగాయాల పాలైన బొమ్మ మాధవి(29) ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. దీంతో మృతుల సంఖ్య 6 కు పెరిగింది. మృతులు రెండు కుటుంబాలకు చెందిన తోడల్లుళ్లు కాగా, చిన్నారులతో సహా రెండు కుటుంబాల్లో అందరూ చనిపోవడంతో మృతుల గ్రామాలలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడుకు చెందిన చెరుపల్లి మహేష్ హైదరాబాదులో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తుండగా, మరో మృతుడు అతని తోడల్లుడు వలిగొండ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మచ్చెందర్ కేబుల్ టివి ఆపరేటర్ గా పనిచేస్తుంటాడు. శని పూజలు చేయించుకునేందుకు రెండు కుటుంబాలు కారులో ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ సమీపంలోని మోపిదేవి వద్ద పూజలు చేయించుకొని, తిరుగు ప్రయాణంలో కనకదుర్గ అమ్మవారు, కోటప్పకొండ తదితర దేవాలయాలను దర్శించుకుని తిరిగి ఇంటికి వస్తూ ఆదివారం అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణ సమీపంలో డివైడర్ను ఢీ కొట్టి మరోవైపు రోడ్డుపై కారు ఫల్టీ కొట్టగా, నార్కట్ పల్లి నుండి అద్దంకి వైపు వెళ్తున్న లారీ వేగంగా బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మాధవి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందింది. సమాచారం అందుకున్న మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి, రెండో పట్టణ సిఐ నరసింహారావు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతులను క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మృతిని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. సిసి ఫుటేజీల ఆధారంగా ప్రమాదానికి కారణమైన లారీ ని గుర్తించి అద్దంకి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మాధవి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. సిసి ఫుటేజీల ఆధారంగా ప్రమాదానికి కారణమైన లారీని గుర్తించి అద్దంకి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ అద్దంకి, నార్కట్ పల్లి బైపాస్ నందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఐదుగురి మృతదేహాలకు మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో సోమవారం ఉదయం సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యు లు బత్తుల లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చిట్యాల నూతన ఎస్ఐగా సైదబాబు:

**అక్షిత, చిట్యాల:**



చిట్యాల నూతన డి సైదా బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. చిట్యాల ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన %జు%.రవి బదిలీపై వెళ్లగా నల్గొండ విఆర్ నుండి చిట్యాలకు ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టారు. గతంలో చిట్యాల ఎస్ఐగా ఈయన కొంత కాలం ఇక్కడ పని చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు..

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. లక్ష్మినారాయణ, తాటిపల్లి పున్నం చందర్ రెడ్డిల సహకారంతో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటీ చైర్మన్ మడిపెద్ది నాగార్జున ప్రధాన కార్యదర్శి బండి రాజు యాదవ్, సభ్యులు గజవెల్లి నాగరాజు, మడిపెద్ది నరేష్, మేరుగు గణేష్, మేరుగు ప్రశాంత్, బండి రఘు, గోగుల అనిల్, బక్క ఆనంద్, మడిపెద్ది రితీష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

వార్డుల్లో పటిష్ఠ పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక అధికారులు



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 30 జనవరి 2024 పేజీలు : 8

## టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో కూరెళ్ళకి సన్మానం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ప్రముఖ కవి, అభినవ పోతన శ్రీ కూరెళ్ళ విఠలాచార్యులు కి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం ఎల్లంకి గ్రామంలోని వారి నివాసం మరియు గ్రంథాలయంలో పూలదండ, శాలువాతో సన్మానించడం మరియు టీఎస్ యుటిఎఫ్ డైరీ,క్యాలెండర్, అనుబంధ పుస్తకాలను బహుకరించడం జరిగింది. గత సంవత్సరం జరిగిన జిల్లా మహాసభలకు కూరెళ్ళ ముఖ్యఅతిథిగా వచ్చారని ఈ సందర్భంగా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ గుర్తు చేశారు. కార్యక్రమంలో రామన్నపేట మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు టేకుల మల్లారెడ్డి , సిరిషాల కృష్ణయ్య పాల్గొన్నారు.

# అక్షిత అక్షరం... ప్రజాయుధం

## విజయకృష్ణ మల్టీ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎం ఎస్ రామకృష్ణ





**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ఉన్నది ఉన్నట్లు...ఉండదు కనికట్టు తరహా ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రంగాప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందనివిజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎం ఎస్ రామకృష్ణ అన్నారు. సోమవారం సూర్యాపేటలోని విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను అక్షిత గ్రూప్ ఆఫ్ న్యుస్ పేపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాస్ మాతంగితో కలిసి రామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎంఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు... ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాయుధంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవ ంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తేప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. మూడు దశాబ్దాల తన జర్నలిజం పయనంలో ముక్కుసూటిగా ఉన్నది ఉన్నట్లుగా వార్తలు రాస్తూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయ పడ్డారు. అక్షిత తెలుగు జాతీయ దినపత్రికను గత పదిహేనేళ్లుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధికై అక్షిత అక్షర శంఖారావం సాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరిక

వార్త 8లో



## ప్రజా సమస్యలపై కదిలిన బాలానగర్ కాంగ్రెస్ నాయకులు

వార్త 8లో

వార్త 2లో



## సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి - కడియం

సర్పంచుల పదవి కాలం ముగుస్తుండడం తో వారికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన లిస్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా పరిషత్ అధ్యక్షులు గిరబోయిన భాగ్యలక్ష్మి....

## మిర్యాలగూడ లయన్స్ కంటి ఆసుపత్రికి ఇంటర్నేషనల్ గుర్తింపు



వార్త 2లో



## ఫిబ్రవరి 16న భారత్ బందును జయప్రదం చేయండి: సిఐటియు

వార్త 8లో

# మిర్యాలగూడ లయన్స్ కంటి ఆసుపత్రికి ఇంటర్నేషనల్ గుర్తింపు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణంలో జూన్ 2017 లో టి.కె.వి రంగాచార్యులు రంగనాయకమ్మ లయన్స్ ఐ హాస్పిటల్ ను ఏర్పాటుచేసి అభాగ్యులకు, నిరుపేదలకు అండగా ఉంటూ 42,000 మందికి కంటి పరీక్షలు చేయడంతో పాటు 3,857 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లను చేసి కంటి వెలుగులు ప్రసాదించినందుకుగాను లయన్స్ ఇంటర్నేషనల్ లో మిర్యాలగూడ లయన్స్ ఐ హాస్పిటల్ కు గుర్తింపు లభించిందని లయన్స్ ఐ హాస్పుటల్ ప్రధాన కార్యదర్శి ముక్కపాటి వెంకటేశ్వరరావు, లయన్స్ డిస్టిక్ మాజీ గవర్నర్ కే ఎన్ ప్రసాద్, ఐ హాస్పిటల్ మెంబర్ ప్రముఖ న్యాయవాది రవీందర్ రెడ్డి, డాక్టర్ జాడీ రాజు, గుండా గోపాలకృష్ణలు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ప్రస్తుతం క్లబ్ అధ్యక్షులుగా లయన్ కర్నాటి రమేష్ కొనసాగుతున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడలో లయన్ సభ్యుడిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చేరిన కొద్ది రోజుల్లోనే ఇంటర్నేషనల్ గుర్తింపు ఐ హాస్పటల్ లభించడం, అవార్డు పొందడం సంతోషకరమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐ హాస్పిటల్ కు ఇంటర్నేషనల్ గుర్తింపు, అవార్డు లభించినందుకు లయన్స్ క్లబ్ కార్యవర్గానికి, సీనియర్లకు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ముక్కపాటి వెంకటేశ్వరరావు, కేన్ ప్రసాద్ లు మాట్లాడుతూ ఆల్ ఇండియా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పర్మినెంట్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ ముంబైలో జరిగినాయని ఎగ్జిబిషన్లో దేశవ్యాప్తంగా లయన్స్ క్లబ్స్ ద్వారా వివిధ నగరాలలో పట్టణాలలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై 240 స్టాల్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లయన్స్ ఐ హాస్పిటల్ కు సంబంధించిన స్టాల్స్ లను ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐ హాస్పిటల్ ద్వారా వేల మందికి కంటి పరీక్షలు ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరిగిందని సమగ్ర వివరాల తో స్టాల్స్ లను ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్లో మిర్యాలగూడ క్లబ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబంధించిన లయన్స్ క్లబ్ ఏర్పాటు నాటి నుంచి నేటి వరకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సంబంధించిన క్లబ్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాల సమాచారం స్టాళ్లను సైతం ఏర్పాటు చేశామన్నారు. మిర్యాలగూడ లయన్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ లను ఇంటర్నేషనల్ లయన్స్ గవర్నర్స్, ఇంటర్నేషనల్ లీడర్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించి స్టాళ్లను పరిశీలించారు. మిర్యాలగూడ ఐ హాస్పిటల్ ద్వారా చేస్తున్న కంటి వైద్య సేవలను పరిశీలించి అభినందించారని, ఐ హాస్పటల్ నాణ్యమైన మెరుగైన సేవలకు గాను ఉత్తమ అవార్డు అందించడం జరిగిందన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జూన్ 2017 లో లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ ఏర్పాటుకు కోట్లాది రూపాయల విలువ గల స్థలాన్ని నాడు జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.రామానుజచార్యులు చొరవతో టికెవి రంగాచార్యులు రంగనాయకమ్మ దాతృత్వంతో కంటి ఆసుపత్రికీ స్థలాన్ని అందజేయగా 2017 లో ప్రారంభించిన కంటి ఆసుపత్రిలో పేదలకు కంటి పరీక్షలు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేయడం, అద్దాలను మందులను అందజేస్తున్నారు. మిర్యాలగూడ లయన్స్ కంటి హాస్పిటల్ కు ఇంటర్నేషనల్ గుర్తింపు లభించడం పట్లలయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ టి శరత్ బాబు అధ్యక్షులు కర్నాటి రమేష్, మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం చైర్మన్ డైమండ్ మా శెట్టి శ్రీనివాస్ లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ కార్యదర్శి లింగయ్య కోశాధికారి ఎం బాబురావు, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సిజేఎస్ఎస్ దివ్యాంగ చార్టర్ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, బిఎం.నాయుడు, జోన్ చైర్ పర్సన్ ఏచూరి భాగ్యలక్ష్మి లయన్ మురహరి, మిర్యాలగూడ లయన్స్ క్లబ్బుల అధ్యక్ష, కార్యదర్శులు లయన్ లీడర్లు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు లభించినందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ లయన్స్ సీనియర్లు, లయన్స్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# విజయ డైరీ వద్ద పాడి రైతుల ధర్నా

### - రైతులకు మద్దతు పలికిన సిపిఎం బిజెపి



**చేర్యాల,జనవరి 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల విజయ డైరీ పై ఆధారపడి వ్యవసాయం లో భాగంగా పాడి పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్న చేర్యాల ప్రాంత పాడి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారుల నిర్లక్ష్య ధోరణిని విడనాడి రైతుల క్షేమం కోసం ఆలోచించాలని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల ప్రాంత పాడి రైతులు చేర్యాల విజయ డైరీ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ చేర్యాల స్థానిక మేనేజర్, డిప్యూటీ డైరెక్టర్ వీరిద్దరూ కుమ్ముక్కై ఈ ప్రాంత రైతుల పట్ల లేనిపోని నిబంధనలను రుద్దుతూ మూడు నెలల నుండి స్వచ్ఛంగా, నిజాయితీగా పాలు పోస్తున్న రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ పాలను రిజెక్ట్ చేస్తూ పాలల్లో వెన్న శాతం లేదని, ఎల్లారు చూపడం లేదని సాల్టు కలుపుతున్నారని ఇంకా ఇతరత్రా సాకులు చెపుతూ ఈ ప్రాంత రైతుల పాలను తీసుకోకుండా ఇబ్బందులు పెడుతూ సరియైన రేటు ఇవ్వకుండా సకాలంలో డబ్బులు చెల్లించకుండా స్వచ్ఛమైన పాలన పోస్తున్నప్పటికీ నానా ఇబ్బందులు పెడుతున్నారని ఈ పద్ధతి మానుకోవాలని వెంటనే సంబంధిత డైరీ పై అధికారులు చేర్యాల మేనేజర్ పై, సిద్దిపేట డిప్యూటీ డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతుల పాలను ఏ సమస్య లేకుండా ప్రతి రోజు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాల రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ ధర్నా, నిరసన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన పాడి రైతులు, సిపిఎం నాయకులు బండ కింది అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి - కడియం

### సర్పంచుల పదవి కాలం ముగుస్తుండడం తో వారికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన లిస్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా పరిషత్ అధ్యక్షులు గిరబోయిన భాగ్యలక్ష్మి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల, జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రాల్లో ఎం.పి.డి.వో కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం ఎం.పి.పి లు బి. నాగజ్యోతి కృష్ణంరాజు, కందుల రేఖ గట్టయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా పరిషత్ అధ్యక్షులు గిరబోయిన భాగ్యలక్ష్మిలు అన్నారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. విది నిర్వహణలో అధికారులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఇక ముందు జరగబోయే సర్వసభ్య సమావేశానికి పూర్తి సమాచారం తో రావాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. బచ్చన్నపేట స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించి ప్రసూతి సంఖ్య ను పెంచాలన్నారు. ఆస్పత్రిలో డాక్టర్లు సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండాలని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం... పదవి ముగియనున్న సర్పంచులను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీటీసీలు,మండల కో ఆప్షన్ సభ్యులు ,ఎంపీడీఓలు, ఎమ్మార్వోలు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ కార్యదర్శిగా పుట్టల రాములు

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మండల కేంద్రమైన వేములపల్లి సిపిఐ గ్రామశాఖ కార్యదర్శిగా పుట్టల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతకమ్యూనిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సమక్షంలో పుట్టల రాములు ను సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పుట్టల రాములు మాట్లాడుతూ గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిపార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు, తన నియమకానికి సహకరించిన మండల కార్యదర్శి జిల్లా యాదగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# శీలం రాములు మృతితో పార్టీకి తీరని లోటు... మేదర మెట్ల వెంకటేశ్వరరావు



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఈరోజు వెల్దండ గ్రామం లో సిపిఎం పార్టీ నాయకుడు శీలం రాములు అనారోగ్యంతో మృతి చెందారు. పార్దేహానికి సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు ఎర్రజెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. రాములు వ్యవసాయ సామాజిక కుటుంబంలో పుట్టినప్పటికీ తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా ఎర్రజెండాకే అంకితం అయ్యారు అని,తుది శ్వాస విడిచే వరకు పనిచేశాడని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మండల కమిటీ సభ్యులు ఏనాల సోమయ్య మాజీ ఎంపీటీసీ సుశీల అంబటి బిక్షం సత్యనారాయణ రాజేష్ మరియు వెల్దండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవునికుంట వరద కాలువను పునరుద్ధరించాలని వినతి



**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి. :**

శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 22 దేవుని కుంట (మేళ్ళచెరువు) కింద వున్న అలుగు భాగంలో అడ్డంగా పెద్ద ఎత్తస్తున బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. అలుగునుండి చెరువు నీరు పారే పురాతన కాలువ పైన బహుళ అంతస్తుల భవనం నిర్మిస్తే ప్రకృతి సిద్ధంగా ఉన్న కాలువకు అడ్డంకి ఏర్పడుతుంది. కాలువ ఆనవాళ్ళు లేకుండా చేసి పరద నీరు పాయే దానికి ఆట%శీ%కం కలిగిస్తున్నారు. ఈ నిర్మాణదారులపై తగిన చర్యలు తీసుకొని దేవుని కుంట వరద కాలువను పునరిద్ధరించాలని కోరుతూ ప్రకృతి మిత్ర ఎన్విరాన్ మెంట్ ప్రొటెక్షన్ సొసైటీ శేరిలింగంపల్లి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ చేరువులోకి నీళ్ళు వచ్చి చేరే పాత వరద కలువను కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డంకులు సృష్టించి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారు. ఇట్టి ఆడ్డంకుల కలన కుంటలోనికి రావలసిన నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నందున, అట్టి కుంట పైభాగంలో అడ్డంకులకు తొలగించి కాలువకు ఆటంకం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని కంట పై భాగంలో ఉన్న పాత నీటి కాలువను పునరిద్ధరించాలని తక్షణమే దేవుని కుంట పై కాలువ అలుగు కాలువను పునరద్ధరించి చెరువును కాపాడాలని వినతి పత్రం లో కోరారు.

# అక్షిత అక్షరం... ప్రజాహితం ...ఎంపిడిఓ జానయ్య




**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాహితంగా పరిడవిల్లు తుందని అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక ముందుకు సాగుతుందని వేములపల్లి ఎంపిడిఓ అవిరెండ్ల జానయ్య ఆకాంక్షించారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేములపల్లి ఎంపిడిఓ అవిరెండ్ల జానయ్యమాట్లాడుతూ ప్రజల చేతుల్లో పాశు పతాస్త్రంగా..ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు.నిజాలను నిర్భయంగా%ా% స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తేప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం శాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వి.నర్సింహ, టైపిస్ట్ సుజాత, ఎన్. అనిత, దైద నిర్మల, ఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

**వేములపల్లి, అక్షితప్రతినిధి:**

మండలంలోని రావులపెంట గ్రామశివారులోనిమూసివాగు నుండి అక్రమంగాఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్ తెలిపారు.ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మూసి వాగునుంచి ఇసుకను తవ్వి అక్రమ రవాణా చేస్తున్న రావులపెంట గ్రామానికి చెందిన జంగిలి యల్లయ్య,ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 05 యుఇ 1158, ట్రాలీ నెంబర్ టిఎస్ 05 యుసి 2931, పసుల రమేష్ ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 05యుబి 7158, ట్రాలీ నెంబర్ టిఎస్ 05యుబి 7159, లను సిజ్ చేసి నిందితులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# యూటిఎఫ్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ చేసిన కొణిజర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి.ఫిబ్రవరి 4 న నేలకొండపల్లిలో జరుగుతున్నటువంటి టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాల ఆహ్వాన పత్రికను ప్రధానోపాధ్యాయురాలు శాంత కుమారి నిన్న కోణిజర్లలో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ మాట్లాడుతూ ఈ విస్తృత కార్యవర్గ సమావేశల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సంఘ రాష్ట్ర బాధ్యులు హాజరవుతున్నారని తెలియజేశారు. ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల సాధన కోసం యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఆవిష్కరణలో టీఎస్ యుటిఎఫ్ కొణిజర్ల మండల అధ్యక్షులు షేక్ లాల్ సయ్యద్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రావు కాంప్లెక్స్ కన్వీనర్ బి హనుమ సీనియర్ కార్యకర్తలు పి విజయ లక్ష్మీ హృదయలక్ష్మీ సీత శారద కృష్ణవేణి శ్రీదేవి శాంతయ్య లావణ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.

**అక్షిత న్యూస్ నెక్కొండ**

నెక్కొండ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకి ప్రభుత్వానికి మధ్యలో వారధిగా వ్యవహరిస్తున్నారన్నారు.రాష్ట్రంలో అర్హులందరికీ కాంగ్రెస్ ప్రటించిన ఆరు గ్యారంటీలను అందజేసే ప్రక్రియ శరవేగంగా సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కొద్ది రోజుల్లోనే మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణ 10లక్షల విలువైన ఆరోగ్య శ్రీ సదుపాయాలను కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ .యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి. మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సింగం ప్రశాంత్.పోలిశెట్టి భానుప్రకాష్. ఈదునూరి దిలీప్. అశోక్. శ్యామ్. రంజిత్. అరుణ్. పాల్గొన్నారు.



# రెండవ అంతర్జాతీయ స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సల్లం

## -మూడు దేశాలతో తలపడి గోల్డ్ మెడల్ సాధించిన మొహమ్మద్ సల్లం

## -మదర్సా మేరాజుల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి చండూర్


**నాంపల్లి, అక్షిత న్యూస్:**




హైదరాబాదులోని ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియం నందు అమర్ సింగ్ వరల్డ్ నాకయామ షటాకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రెండవ అంతర్జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫు, థాయికాండో, పోటీలలో చండూర్, నాంపల్లి మదర్సా మెరాజుల్ ఉటమ్ ఎడ్యుకేషన్ సొసైటీ విద్యార్థి మహమ్మద్ సల్లం మొదటి రౌండ్లో బంగ్లాదేశ్ తో 2-0 తేడాతో రెండవ రౌండ్లో నేపాల్ తో 3-0 తేడాతో ,మూడవ రౌండ్లో 5-4 తేడాతో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ షేక్ షంషీర్, ప్రిన్సిపాల్ హాఫీజ్ అబ్దుల్లా నూర్ రసీద్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, కిక్ బాక్సింగ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోచ్ డాక్టర్ టిప్పు సుల్తాన్, మాజీ ఎంపీపీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూల వెంకటయ్య, నాంపల్లి ఉపసర్పంచ్ షేక్ అస్రాభి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ పాషా, తదితరులు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# మియాపూర్ డివిజన్ బాలాజీ నగర్ అక్రమ నిర్మాణం పై చందా నగర్ డిప్యూటి కమిషనర్ కు ఫిర్యాదు





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ బాలాజీనగర్ సర్వే నం 41 నందు ప్లాట్ నం 59%ఝ% లో 100గజాల విస్తీర్ణంలో గల స్థలంలో నిర్మాణ పరిమితులు అతిక్రమించి 6 అంతస్తుల నిర్మాణం పై చందానగర్ సర్కిల్ 21 మున్సిపల్ కమిషనర్ కు మియాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల తిరుపతి ఫిర్యాదు చేశారు. నిబంధనలను అతిక్రమించి 6అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణ దారునిపై వెంటనే చర్యలూ తీసుకుని డిమాలేశన్ చేయాలని ఆయన సూచించారు.

# డి పి ఆర్ ఓ రమేష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి

## జర్నలిస్టులను కావాలని ఇబ్బందులకు గురి చేసినట్టు రుజువైతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు హామీ ఇచ్చిన కలెక్టర్

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**



జర్నలిస్టులను కావాలని ఇబ్బందులకు గురి చేసినట్లయితే డిపిఆర్ఓ రమేష్ పై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. సోమవారం యూనియన్లకు అతీతంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో వివరించిన ప్రకారం ఈనెల 27న శనివారం రోజు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా డిపిఆర్ఓ వ్యవహరించిన తీరు పలు జర్నలిస్టుల ను మనస్థాపానికి గురి చేసే విధంగా ఆయన వ్యవహారం శైలి ఉందన్నారు. ప్రముఖ పత్రికలు, చానళ్లు అంటూ డిఎస్పీకి ప్రొసీడింగ్స్ పంపడంతో పాటు చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు, చిన్న చానళ్ళు,పెద్ద చానళ్లు అంటూ విలేకరుల మధ్యన విభేదాలకు డిపిఆర్ఓ కారకుడు అయ్యాడని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కొందరు విలేకరులను మాత్రమే మున్సిపల్ కార్యాలయంలోనికి అనుమతించి, మిగతా జర్నలిస్టులను అనుమతించకుండా పోలీసులతో అడ్డుకొని అవమానపరిచాడనీ, జోన్ 1 నుండి అక్రమంగా జోన్ 2 లో అర్హత లేకున్నా అసిస్టెంట్ డైరెక్టర్ గా కొనసాగుతున్నాడని, అక్రిడిటేషన్ జారీలో అవకతవకలకు పాల్పడ్డారని, విలేకరుల మనోభావాలను ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా కించపరిచేలా ప్రవర్తించారని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు కు ఇచ్చిన వినతిపత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ బంటు కృష్ణ, ఐత బోయిన రాంబాబు గౌడ్, పాల్వాయి జానయ్య, బుక్కా రాంబాబు, నాయిని శ్రీనివాసరావు,గన్నోజు జనార్ధన చారి, నాగరాజు, సురేష్, ఎరుకల సైదులు గౌడ్, కొండ శ్రీనివాసరావు, మామిడి శంకర్, మామిడి శ్రవణ్, పడిశిరి వెంకట్, నజీర్, జహీర్, నందిపాటి సైదులు, వాసా చంద్రశేఖర్, గిరీష్, వెంకట్రావు, రాజు, ప్రవీణ్, రమేష్, వెంకటేష్, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తాపీ మేస్త్రి మృతి

**చేర్యాల,జనవరి 28 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన మల్లిగారి మోహన్ (52) మృతి. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున మోహన్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడు మోహన్ కు సీనియర్ జర్నలిస్టు భిక్షపతి సోదరుడు కావడంతో పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పార్థివ దేహం పై నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు.

# కార్మికులకు అండగా ఉంటాం..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మేడ్చల్ దేవరయంజాల్ ఇండస్ట్రియల్ ఏరియా లో "యాక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో నరేష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కంపెనీలో డ్యూటీ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డు మార్గాన యాక్సిడెంట్ కావడం జరిగింది... యాక్సిడెంట్ కావడంతో అక్కడక్కడ చిన్న స్థాయి దెబ్బలు తగిలాయి, యాక్సిడెంట్ కావడంతో నరేష్ డ్యూటీ మానేయడం జరిగింది... యాక్సిడెంట్ అయిన నరేష్ కి నష్టపరిహారం కంపెనీ యజమాన్యం ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి నరేష్ కు రావలసిన నష్టపరిహారం, 65000/- వేల రూపాయలను ఇప్పించడం జరిగింది... కార్మికుని కుటుంబం మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి.మనోజ్ కుమార్.అనిల్ కుమార్.సుదర్శన్.జగన్ తదితరులు పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీ కీ చిక్కిన హెడ్ కానిస్టేబుల్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం పరిధిలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ లో లంచం తీసుకుంటూ హెడ్ కానిస్టేబుల్ ఏసీబీ అధికారులకు చిక్కాడు.హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు రూ.50 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయారు. కుటుంబ ఆస్తుల వివాదంలో 41 సీఆర్పీసీ కింద నోటీసులు ఇవ్వటానికి రైటర్ కోటేశ్వరరావు లంచం డిమాండ్ చేశారు.రూ.50వేలు లంచం తీసుకుంటుండగా నిన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



# ఎండిపోయిన పంటలను రక్షించండి

## మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**



మిర్యాలగూడ మండలం తక్కేళ్లపహాడ్, మైనవారి గూడెం, ఉట్లపల్లి గ్రామాలలో సాగర్ ఎడమ కాలువ నీరు రాక, భూగర్భ జలాలు పడిపోయి నీరులేక ఎండిపోతున్న పంటపొలాలను రైతు సంఘం ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువకు నీళ్లు విడుదల చేసి, ఎండిపోతున్న పంటపొలాలను, పడిపోతున్న భూగర్భ జలాలను కాపాడాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.రైతులు ఎకరానికి దాదాపు 25,000 ఖర్చు పెట్టి పంట వేశారని కంటికి రెప్పలాగా కాపాడుతూ వచ్చినటువంటి పంట నేడు పొట్టదశకు వచ్చిందని కానీ సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయక పోయే సరికి, భూగర్భ జలాలు పడిపోయి నేల మొత్తం నెర్రలు బారి పంట చేతికొచ్చే పరిస్థితి లేకుండా పోతుందని అన్నదాత ఆవేదన చెందుతున్నాడని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారం లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వం తో మాట్లాడి ఆల్మట్టి నుంచి నీరు వచ్చేవిదంగా మాట్లాడి నీళ్లు ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాని సూచించారు. లేకుంటే రాబోయే రోజులలో తాగునిటీ కి ఇబ్బందిపడే పరిస్థితి ఉంటుందని వారు ఆవేధన చెందారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రవినాయక్, గీత సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతు సంగం మండల అధ్యక్షులు గోవిందరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, నాగ్ హుస్సేన్,గజ్జి శేఖర్, పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదలకు ఇంటిస్థలం,ఋణ సాయం అందించాలి

## వ్య.కా.స జిల్లా నాయకులు జల్లెల పెంటయ్య



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఇంటి స్థలం లేని పేదలకు 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం వెంటనే అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. వ్య.కా.స ఆద్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కనీసం ఇంటి స్థలం లేక ఉన్నా కట్టుకునే స్థోమత లేక అనేక మంది పేదలు కాలమెల్లదీస్తున్నారన్నారు. గ్రామాల్లో అనేక ప్రభుత్వ స్థలాలు నిరుపయోగంగా ఉండి అన్యాక్రాంతం అవుతున్నా కనీసం ఇంటి స్థలం ఇవ్వడానికి ప్రభుత్వానికి చలనం లేదు.దరఖాస్తులు స్వీకరించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికి సర్వే చేయలేదన్నారు. వెంటనే దరఖాస్తుల ఆదారంగా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పేదలకు ఇండ్ల స్థలాలు,ఇంటి ఋణాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్,నాయకులు పిట్టల శ్రీనివాస్,శానగొండ వెంకటేశ్వర్లు,నాగయ్య,ఎర్ర రవిందర్,రాము,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గస్థాయిలో మూడు రోజులు స్నూకర్ గేమ్స్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోనిసూర్యాపేట రోడ్డులో గల స్థానిక మదార్ స్నూకర్ పాయింట్ లో కోదాడ నియోజకవర్గం స్థాయిలో మూడు రోజులపాటు స్మోకర్ ఆటల పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు ఎస్.కె ఫిరోజ్ తెలిపారు ఇందులో భాగంగా మొదటి బహుమతి వెంకట్ ద్వితీయ బహుమతి నజీర్ మీర్జా గెలుచుకున్నారు ఇట్టి బహుమతుల మొదటి దాత బుర్ర జతిన్ జ్ఞాపకార్థం బుర్ర సైదులు 9వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె మదార్ చేతులు మీదుగా అందజేయడం జరిగింది ద్వితీయ బహుమతి దాత కోటమర్తి విద్యాసాగర్ చేతుల మీదుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది తృతీయ బహుమతి దాత కంచుకొమ్ముల శంకర్ చేతుల మీదుగా కిరణ్ కు అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎస్.కె బైజాన్ మోయిన్ రఫీ ఇమ్రాన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మైసమ్మ హుండీ ఆదాయం 2,17,713రూపాయలు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం 29**

గట్టు మైసమ్మ అమ్మవారి జాతర ఆదివారం జరిగిన సందర్భంగా ఈవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెకింపు కార్యక్రమం నిర్వహించారు అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు 2,17,713/- రూపాయాలు వచ్చినవాని తెలిపారు రానున్న రోజుల్లో పట్టణ ప్రజలు అందరు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి , కౌన్సిలర్ బండారు ఆంజనేయులు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యల్ యాదవ్ ఉత్సవ కమిటీ చైర్మన్ పోట్లచేరువు నారాయణ ఆలయ ధర్మ కర్త బొక్క జంగారెడ్డి , కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



రాధాకృష్ణ ప్రధాన కార్యదర్శి హరి శంకర్ మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి ప్రసాద్ , ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు...

# సమన్వయంతో పూర్తి చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖ అధికారులతో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సమన్వయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎ. గోపాల్ కలెక్టర్ కు వివరించారు. ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఒకరోజు రెండు విడతలుగా ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని డిఐఈఓ గోపాల్, తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి గణేష్, సీఐ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఎన్పీడీసీఎల్ ఏడీఈ పి అశోక్, డివిజనల్ పంచాయతీ అధికారి పాల్గొన్నారు.



# ఆయిల్ ఫాం సాగుపై అవగాహనా సదస్సు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



ఆయిల్ ఫాం రైతులకు సిరిపురం గ్రామంలో రైతు మేక అశోక్ రెడ్డి ఆయిల్ ఫాం క్షేత్రంలో ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు తొటల పెంపకం,ఎరువుల యాజమాన్యం,నీటి యాజమాన్యం మరియు అబ్లేషన్ (పూత తీయడం) అనే అంశాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సందర్బంగా (టిఎస్.ఆయిల్ ఫెడ్) రాష్ట్ర టెక్నికల్ అడ్వైజర్ బి.రాజశేఖర్ రెడ్డి అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చిర పురీగులు,తెగుళ్ళు,బయో ఫెర్టిలైజర్ ఆవశ్యకత,పర పరాగ సంపర్కానికి దోహదపడే కీటకాల ఆవశ్యకత మరియు వాటిని సేకరించుకునే విధానం,గెలల కొనుగోలు కేంద్రాలపై ,మార్కెటింగ్,రాయితీల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కో-ఆర్డినేటర్ ఏ.ప్రవీణ్ కుమార్,మండల ఫీల్డ్ ఆఫీసర్ వై.ప్రశాంత్,రైతులు జనార్దన్ రెడ్డి,కట్ట నారాయణ రెడ్డి,సుదేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ లైబ్రరీల ఏర్పాటుకు చర్యలు

## – జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక 2024-25 బడ్జెట్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ మేరకు మొబైల్ లైబ్రరీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఈ మొబైల్ లైబ్రరీల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీంతో విద్యార్థులకు పుస్తక పఠనం అలవరుతుందని ఆయన వివరించారు. అంతేగాక చిన్నారుల మానసిక వికాసం మరింతగా పెంపొందుతుందని అయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీపీఓ రంగాచారి, డీఈఓ రాము, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం. సుధీర్ పాల్గొన్నారు.

# నూతన సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎల్ శ్రీను

**చేర్యాల,జనవరి 29 అక్షిత ప్రతినిధి:**



సిద్దిపేట జిల్లా చేర్యాల నూతన సీఐ గా సోమవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన ఎల్ శ్రీను, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని మరియు శాంతి భద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సర్కిల్ పరిధిలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి తనను కలవాలని ప్రజలకు సూచించారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# ఎక్వాయిపల్లి లో స్మశాన వాటికను ప్రారంభించిన జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో స్మశాన వాటికను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో స్మశానవాటికలను నిర్మించిందని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం సంబంధించిన వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య ఎంపీటీసీ పాలకూర్ల ఉమాపతి సర్పంచ్ సుగుణ సాయిలు వార్డు సభ్యులు బిక్షపతి వెంకటేష్ చంద్రయ్య చోటే నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుమ్మడికాయని తలపిస్తున్న సొరకాయ

**ఉత్తమ్ పద్మావతి నగర్ లో మిద్దె పై కాస్తున్న 10 కేజీల సైజులో సొరకాయలు**

**జర్నలిస్టు జూలూరు బసవయ్య నివాసం ఉంటున్న ఇంట్లో విరగ కాస్తున్న సొరకాయలు**



**కోదాడ అక్షిత ప్రతినిధి**



సొరకాయలు సాధారణంగా ఐదారు కేజీల బరువు ఉంటాయి. కాని కోదాడ పట్టణంలోని ఉత్తం పద్మావతి నగర్ లో జర్నలిస్టు జూలూరు బసవయ్య అద్దెకుంటున్న నివాసంలో సొరకాయలు విరగ కాస్తున్నాయి తీగ మేడ మొత్తం పాకి. ఒక్కో సొరకాయ సుమారు 10 కిలోలకు పైగా బరువు ఉంది. సొరకాయ సైజు చూసి స్థానిక నివాసులు ఆశ్చర్యపోతున్నారు. సారవంతమైన నేల నిత్యం నీళ్లు పోయడం వల్ల నాణ్యమైన విత్తనం మొలకెత్తడంతో కాయ సైజు విపరీతంగా పెరిగిందని బసవయ్య పేర్కొన్నారు కుటుంబ సభ్యులు సొరకాయలను తెంపి స్థానికులకు పంపిస్తున్నామని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు వీరితోపాటు చామర్తి జ్ఞానేశ్వరి సితార జూలూరు భార్గవి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు





# బీరప్ప కామరతి కల్యాణానికి ముహూర్తం ఖరారు



**చేర్యాల,జనవరి 29 అక్షిత ప్రతినిధి:**

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆకునూర్ గ్రామ బీరప్ప- కామరతి కళ్యాణ వేడుకలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారు. చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీరప్ప దేవాలయం వద్ద సోమవారం గొల్ల కురుమల సంఘ సభ్యుల సమక్షంలో బీర్ల కళాకారులు తెలిపిన సమాచారం ప్రకారం మార్చి 17న ఆదివారం రోజున పాలు నెయ్యి పోయుటకు శుభ ముహూర్తాన్ని ప్రకటిస్తూ, ఏప్రిల్ 1న కళ్యాణం జరిపేందుకు ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ గొల్ల, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన ఎమ్మెల్యే వీరేశం కి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన పాఠశాలలన్నిటిని పునః ప్రారంభిస్తామని ప్రకటించడం పట్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ పక్షాన హర్షం వ్యక్తం చేశారు.సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్ రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి సిరిగిరెడ్డి మల్లారెడ్డి ,ఎండి రెహన్ ఎండి జమీరుద్దీన్ జెల్లా వెంకటేశం తిమ్మాపురం మహేందర్ రెడ్డి వనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి హోదాలో కోమటిరెడ్డి ప్రవర్తన ఆటవికంగా ఉంది

## యాదాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి పై కోమటిరెడ్డి ఆయన అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

మంత్రి అయిన తర్వాత బుద్ధి మారుతుంది అనుకుంటే ఇంకా హీనంగా ఉందిమాధవరెడ్డి పేరు చెప్పుకుని, ఆయన అనుచరులకు సిగరెట్లు మోసి బతికిన చరిత్ర వెంకట్ రెడ్డి దిఅహంకారం తలకెక్కిందికిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్ నుండి తొలగిస్తాడనే దొంగ దీక్ష20 ఏళ్ల పాలనలో నల్లగొండకు వెంకటరెడ్డి చేసింది శూన్యంఇన్ని వ్యక్తిగతంగా మాట్లాడం మొదలు పెడితే తట్టుకోలేవురేవంత్ బెడ్ రూమ్ లోకి పోయి కాళ్లు పట్టుకుంటేనే వెంకట్ రెడ్డికి మంత్రి పదవి వచ్చిందికెసిఆర్ కేటీఆర్ ల గురించి మాధవ గురించి మాధవరెడ్డి గురించి మాట్లాడే హక్కు వెంకట్ రెడ్డికి లేదుమేమంతా ఉద్యమం చేస్తుంటే రాజశేఖర్ రెడ్డి బూట్లు నాకిన వ్యక్తి కోమటిరెడ్డికోమటిరెడ్డి చరిత్ర ఇంకా చాలా ఉంది అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై రాచకొండ కమిషనర్ డిజిపి లు చర్యలు తీసుకోవాలిసందీప్ రెడ్డిని రక్షించాల్సిన పోలీసులే నెట్టి వేయడం దారుణంనల్లగొండ జిల్లా చైతన్య ముందు వెంకటరెడ్డి అహంకారం దేనికి పనికిరాదుపథకాల గురించి ప్రజలు ఎక్కడ నిలదీస్తారో అనీ పథకం ప్రకారమే కాంగ్రెస్ నాయకుల ౹డ్రామాలుఇప్పటికైనా అహంకారాన్ని మానుకోవాలి .తప్పుదు మాట్లాడింది ఎవరో పోలీసులు విచారణ జరపాలి.ఆటవిక మాటలు చేతలు మానుకోకపోతే తగిన మూల్యం తప్పదు మీడియా సమావేశంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవి రెడ్డి కమల సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

ప్రమాదవశాత్తు షోలాపూర్ నందు యాక్సిడెంట్ అయ్యి అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయటపడ్డ భారతి కి శ్రీ జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందించిన చైర్పర్సన్ శ్రీమతి దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి .

# పిబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి ని జయప్రదం చేయండి

## యంసీపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదంశెట్టి రమేష్



**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**

పిబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి ని జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదంశెట్టి రమేష్ పిలుపునిచ్చారు. సోమ వారం రోజు స్టాలిన్ నగర్ లో జరిగిన యం సి పి ఐ యు మియాపూర్ డివిజన్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతి థి హాజరైన ఆయన మాట్లాడుతూ.. బడుగు,బలహీన వర్గాలకు ఆశాజ్యోతి పేదల పెన్నిధి తాండ్ర కుమార్ అని అన్నారు. ఆయన ద్వితీయ వర్ధంతి నీ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద,పాసిస్ట్ వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ మియాపూర్ లో రాష్ట్ర సదస్సు జరుపుతున్నామని, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులను హజరు పరుస్తూ పెద్దఎత్తున కార్యక్రమాన్ని జరుపుతున్నామని తెలియజేశారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ కమిటీ సభ్యులు యం చందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకురాలు పి.భాగమ్మ,మియాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇ.దశరత్ నాయక్,డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గూడ లావణ్య, జి శివాని, జి లలిత,డి నర్సింహా ,బి అరుణ,గౌసియా బేగం,ఇషాక్, నాగభూషణం, టీ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెంది అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా
ఇంజనీరింగ్.27
హెల్త్, సానిటేషన్.09
ప్రాపర్టీ టాక్స్ రెవెన్యూ 15 టౌన్ ప్లానింగ్ 52

మొత్తం 103 వినతులు రాగా ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ లు అనిసుర్ రషీద్,రవీందర్ యాదవ్, ఎస్.ఈ. లు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, హెచ్ ఓ రమేష్,డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి,టి.పి.ఆర్.ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

## – జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య ....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, ప్రజావాణిలో అర్జీదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసిఅర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 64 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. పెండింగ్లో ఉన్న అర్జీల గురించి ఆరా తీశారు.అదే విధంగా ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి అధికారి తమ కార్యాలయ సిబ్బంది చేత గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు.లింగాల ఘనపూర్ మండలం, కుందారం గ్రామంకి చెందిన గుగ్గిలి ఐలయ్య భూమి తగాదాల కొరకు దరఖస్తు చేసుకున్నారు.జనగామకు చెందిన ఎండీ ఇమ్రాన్ విద్యా శాఖ కు సంబంధించిన ఉపాధి కల్పన కు దరఖాస్తు చేసియున్నారు. స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన గాదె చిట్టిబాబు మీ సేవ మంజూరుకు అర్జీ ద్వారా కోరారు. రఘునాథ్పల్లీ కి చెందిన బీ. సందీప్ సదరన్ సర్టిఫికెట్ ఇప్పించటకు వినతిపత్రం సమర్పించనైనది. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, ఆర్డిఓలు మురళీ కృష్ణ, రాంమూర్తి, డిఆర్డిఓ మొగులప్ప , సిపిఓ యస్కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, డీపీవో రంగాచారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఏఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై కదిలిన బాలానగర్ కాంగ్రెస్ నాయకులు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ అన్న సూచన మేరకు సోమవారం బాలానగర్ డివిజన్ ముఖ్యనాయకులు డివిజన్లలోని ప్రతి బస్తీ, కాలనీలు విస్తృతంగా పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల వివరాలను ఇంచార్జ్ దృష్టికి తీసుకువెళ్లి తొందరగా సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రెటరీ కొండకింది పుష్ప రెడ్డి, ఏ.బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మాజీ కౌన్సిలర్స్ సంజీవ,లక్ష్మయ్య,సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఎస్సీ.డిపార్ట్మెంట్ వైస్ ఛైర్మన్ మధుమోహన్,మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, డివిజన్ జనరల్ సెక్రటరీలు మహేందర్,హేమంత్,నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, ఎస్సీ సెల్ కన్వీనర్ జిల్లా శివ,పుట్టపాక రాము,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న భారత్ బందును జయప్రదం చేయండి: సిఐటియు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం రోజున సిపిఎం కార్యాలయం లో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం ఇంజ ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మెను, భారత్ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంబిస్తూ ప్రజలపై కార్మికులపై రైతుల పైన అనేకమైనటువంటి భారాలు వేస్తూ కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మంత్రిత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి ఛాంపియన్ చేయాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి అన్న బోయిన రాజు అమాలి కార్మికులు ఆలేటి సిద్ధిరాములు బోడపట్ల బాలరాజు సిఐటియు మండల నాయకులు పర్వతం నరసింహులు, మానేపల్లి లక్ష్మణ్, భవన నిర్మాణ రంగ కార్మికులు బుర్రి సుధాకర్, గంధ మల్ల మనోహర్, మనీ, రాజు, కార్తీక్, అమ్ములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సూర్యవంషీ ప్రలిత్



కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సూర్యవంషీ ప్రలిత్ నియమితులయ్యారు. సోమవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియామక పత్రంను చల్ల నరసింహారెడ్డి కార్యలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్యవంశం ప్రలిత్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో డిసిసి సెక్రెటరీగా నియమించిన పార్టీ అధిష్టానానికి సోనియాగాంధీకి,రాహుల్ గాంధీ కి, రేవంత్ రెడ్డి కి, భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరిక

### బిజెపి పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం

### భాజాపా పట్టణ అధ్యక్షుడు సాతులూరి హనుమంతరావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో బాలాజీ నగర్ నందు రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి అసెంబ్లీ కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య చేతుల మీదుగా పార్టీలోకి పలువురి చేరికలు జరిగాయి పార్టీలో చేరిన వారు బర్మావత్ శంకర్ నాయక్ భూక్య రాములు నాయక్ గుగులోతు హర్ష బర్మావత్ గురు పగిళ్ల సోమశేఖర్ యశ్వంత్ దుర్గాప్రసాద్ ధారావత్ సిద్దు లక్ష్మి భద్రమ్మ సౌమ్య తదితరులు బిజెపి పార్టీలో చేరినారు ఈ సందర్భంగా బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పరిపాలన లో సామాన్య ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదు అని బిజెపి పార్టీ రేషన్ ద్వారా ప్రతి ఒక్క ఇంటికి కరోనా టైం నుండి ఇప్పటివరకు రేషన్ ఇస్తూ నిరుద్యోగులకు ఉపాధి కింద ముద్ర లోన్ ద్వారా చిరు వ్యాపారులని ఆదుకుంటూ జీరో అకౌంట్ ద్వారా ప్రతి సామాన్యులకు బ్యాంక్ ఎకౌంటు తీసుకొని రుణాలు పొందే విధంగా ప్రభుత్వ పథకాల అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై బిజెపిలోకి ప్రజలు యువత దేశవ్యాప్తంగా ఆసక్తి చూపుతున్నారని బిజెపిలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు దుగ్గి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోనె శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

బాలాజీ నగర్ విజయ దుర్గ సెంటర్ నందు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓల్డ్ బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మరియు ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ రావు, మాజీ కార్పొరేటర్ బాబురావు విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఆర్ యువసేన అధ్యక్షులు మండల్ గోపి గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్,స్వరూప గౌడ్,బాసాని ప్రతాపరెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి,అంజిరెడ్డి,మొలుగు మధుసూదన్ రావు, డాక్టర్ వెంకట్రావు,ఆరోగ్య రెడ్డి, జూకంటి శ్రీకాంత్, విజయ్ గౌడ్, జస్వంత్, రాజు నాయక్, గోవింద్, శాంతి కుమార్,జి.సాయి,కుమార్, సాయినాథ్ రెడ్డి, శివకుమార్ గౌడ్, మరియు పార్టీ నాయకులు అభిమానులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# వార్డుల్లో పటిష్ఠ పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక అధికారులు

### జిడబ్ల్యూ ఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వార్డుల్లో పరిష్ఠ పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని సానిటేషన్, పన్నుల వసూళ్లు, పట్టణ ప్రణాళిక విభాగ అంశాలపై సమీక్షించి సమర్ధ నిర్వహనకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్ లో ఖచ్చితం గా 30-40 మంది పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజు విధుల్లో ఉండాలని, విలీన గ్రామాల్లో 40 మంది విధుల్లో ఉండాలని, క్షేత్ర స్థాయి లో తాను. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, అట్టి క్రమం లో విధుల్లో లేకుంటే చర్యలు తప్పవని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, పారిశుధ్య సిబ్బంది బయో మెట్రిక్ హాజరు వేసి విధులో లేకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ లకు వారి డివిజన్ లలో ఎన్ని స్వచ్ఛ ఆటో లు పనిచేస్తున్నాయో కనీస అవగాహన కలిగి ఉండాలని, కమర్షియల్ నిర్మాణాల ఆక్రమణలు, పార్కింగ్ సంబంధ సమాచారం తో ప్రణాళిక తయారు చేయాలని, ఆక్రమణలు కూల్చివేతలు చేపట్టాలని, టి ఎస్-బిపాస్ సంబంధ సమాచారం అందుబాటులో ఉండాలని, రెవిన్యూ అధికారులు, బిల్ కలెక్టర్ లు పన్నుల వసూళ్ల కోరకు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ కనుగుణంగా వసూళ్లు జరపాలని, ట్రేడ్ వసూళ్ల లో లక్ష్యాన్ని చేరుకోవాలని పన్నులు చెల్లించకుంటే దుకాణాలు సీజ్ చేయాలని, నల్లా కనెక్షన్లల్ వసూళ్లలో టాప్ 100 బకాయిలను గుర్తించి వాటి వసూళ్ల పై దృష్టి సారించాలని, రాబోవు 2 నెలలు పన్ను వసూళ్లకు అత్యంత కీలకం అని, ప్రతి వార్డ్ కు ఒక ప్రత్యేక అధికారిని, బిల్ కలెక్టర్ ను నియమించి వసూళ్ల లో వేగం పెరిగేలా చూస్తామని అన్నారు. ముఖ్య ఆరోగ్యాధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్ లు,శానిటరీ సూపర్ వైజర్ లతో ప్రతి రోజు టేలి కాన్ఫరెన్స్ నిర్వహించి శానిటేషన్ మెరుగు పడేలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ లు అనిసుర్ రషీద్,రవీందర్ యాదవ్,ఎస్ ఈ లు కృష్ణ రావు,ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం,హెచ్ ఓ రమేష్,డిప్యూటీ కమిషనర్ లు రవీందర్,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.